నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
29 జూన్
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్


ఎన్నికల్లో ఓడిపోయినవారు ఎందుకు తాము ఓటమి పాలయ్యామని మథనపడతారు, ఆ ఓటమిని జీర్ణించుకున్నాక అది నేర్పిన పాఠాలేమిటో తెలుసుకుంటారు. ఐతే, గెలిచినవారు ఆ గెలుపు నుండి నేర్చుకుంటారా అన్నది ప్రశ్న. ఓటమి మాదిరిగానే గెలుపు కూడా ఒక అనుభవమే. ప్రతీ అనుభవమూ పాఠాలను మన ముందుంచుతుంది. నేర్చుకోవడం, లేదా పట్టించుకోకపోవడం అనేది మన వంతు. తెలుగుదేశం కూటమి సాధించినది నిస్సం దేహంగా ఘన విజయమే.



# గెలుపోటములపై ఒకరిపై ఒకరు విమర్శలు..!

- ఓడిపోయామని అంతర్మాదనంలో వైసిపి
- నేర్చుకున్న పాఠాలపై దశ నిర్దేశం చేయనున్న నాయకులు
- గెలుపు సంబరాలలో టిడిపి ..భవిష్యత్తు కార్యాచరణ పై ప్రణాళికలు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** రాజకీయ పండితుల అంచనాలను మించిపోయి 164 సీట్లు గెలుచు కున్నారు. దాదాపు ఇదే స్థాయిలో గత ఎన్నికలలో 151 సీట్లు ఒక్క వైసిపినే గెలుచుకుంది. ఐదేళ్ళు పూర్తయ్యేసరికి అందులో మధ్యన ఉన్న '5' అదృశ్యమై 11 సీట్లు మాత్రం మిగిలాయి. కాబట్టి ఐదేళ్ళ తర్వాత మళ్ళీ ప్రజల వద్దకు పోయి తీర్పు కోరవలసి వుంటుంది అనేది పదవీ కాలం మొత్తంలో మరిచిపోకూడదని ఇప్పుడు గెలిచినవారు గుర్తుంచుకోవాలి.
తన నవ రత్నాలూ తమ పార్టీని గ్యారంటీగా గెలిపిస్తాయని జగన్ బలంగా నమ్మారు. దానినే పదే పదే చెప్తూ వచ్చారు. కాని ఆ నవరత్నాలు జగన్ పార్టీకి 40 శాతం ఓట్లను తెచ్చిపెట్టాయి తప్ప గెలుపును ఇవ్వడానికి సరిపోలేదు. ప్రజలకు ఏమిచ్చాం మనం అనేది మాత్రమే సరిపోదని, ఎలా పరిపాలించాం, వారితో పదవీ కాలమంతా ఎలా మెలిగాం అన్నది కూడా ప్రధానం అని ఫలితాలు చెప్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల మనోభావాలను ఎప్పటికప్పుడు పట్టించుకుంటూ వుండాలి అన్నది పాలకులు విస్మరించకూడదు. దానిని విస్మరించి ప్రజాసంఘాలతో గాని, ఉద్యమాల ప్రతినిధులతోగాని, తక్కిన రాజకీయ పక్షాలతోగాని జగన్ ఏనాడూ సంప్రదింపులు చేయలేదు. వారిచ్చిన సలహాలను గాని, వారి డిమాండ్లను గాని చెవిన పెట్టనూలేదు. పైగా నిరంకుశంగా ప్రజా ఉద్యమాలను అణచివేశారు. నిర్బంధాలకు పూనుకున్నారు. ఈ మారు గెలిచిన తర్వాత చంద్రబాబు మాట్లాడుతూ తాను పూర్తిగా మారిపోయానని, మారిన చంద్రబాబును మీరంతా చూడబోతున్నారని ప్రకటించారు. అందరు చెప్పేవీ విని పని చేస్తానని కూడా చెప్పారు. మంచిదే. ఐతే ఇది ఆచరణలో తేలే విషయం. కనుక ఐదేళ్ళ పాటూ ప్రజాస్వామ్యయుతంగా పని చేయనున్నారా లేదా పాత, ఏకపక్ష పోకడలలోకే మళ్ళీ వెనుదిరుగుతారా అన్నది చూడాల్సిందే. ఏమైనా, జగన్ నిరంకుశ పాలనను తిరస్కరించాలనుకున్నారు గనుకనే ప్రజలు తమకు ఈ గెలుపునిచ్చారు అన్నది చంద్రబాబు మరిచిపోకూడని విషయం. అప్పటి నవరత్నాలు, లేదా ఇప్పుడు సూపర్ సిక్స్ మాత్రమే సరిపోవు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి

మిగతా 3లో..

# తెలంగాణ, ఝార్ఖండ్ గవర్నర్‌కు శుభాకాంక్షలు చెప్పిన అధికారులు, ఎమ్మెల్యే







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు పట్టణం కృష్ణ నగర్ లో వున్న శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానానికి దర్శనార్ధం విచ్చేసిన తెలంగాణ , జార?ండ్ గవర్నర్ , పుదుచ్చేరి లెఫ్టెనెంట్ గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ గారికి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , జిల్లా ఎస్పీ తుషార్ దూడి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవి లు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో గవర్నర్ గారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందించారు. అనంతరం గౌరవ గవర్నర్ మీడియా వారితో మాట్లాడుతూ దేవాలయాల దర్శనార్ధం ఆంధ్ర ప్రదేశ్ కు వచ్చానన్నారు. చిరకాల మిత్రులు క్రొత్తగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు గారిని కలసి అభినందనలు తెలపడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎంతో ఉత్సాహాన్ని ఆయన కలిగి వున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వారితో మాట్లాడం జరిగిందన్నారు. దక్షిణ భారతంలో వున్న నదుల అనుసంధానం వల్ల వర్షపు జలాలు నిరుపయోగంగా సముద్రంలో కలవకుండా వుంటుందని , అందువల్ల నీటి కొరత ఉన్న ప్రాంతాల కు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నానన్నారు. కార్యక్రమం అనం తరం గవర్నర్ శ్రీ సి.పి.రాధాకృష్ణన్ గారు విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి.శ్రీఖర్ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# మంచం పట్టిన పల్లె



... 3లో..

- గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
- గ్రామాల్లో పెరుగుతున్న జ్వరాలు, ఆస్పత్రులకు రోగుల తాకిడి
- పట్టించుకోని అధికారులు

చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం మార్పు వచ్చింది. పరిశుభ్రమైన తాగునీరు అందించడం లో అధికారులు విఫలమవుతున్నారు.. వీధుల్లో, ఇండ్ల పక్కన నీరు నిలిచి ఉంటోంది. ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉంటోంది. దీనివల్ల పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. పల్లెలు, పట్టణం అనే తేడా లేకుండాదోమలు దండయాత్ర చేస్తున్నాయి.. వర్షాకాలం కావటం వల్ల వాతావరణంలో పెద్ద ఎత్తున మార్పులు ఏర్పడి సీజనల్‌వ్యాధులు విజృభిస్తున్నాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా పల్లెలు జ్వరాల బారిన పడుతున్నాయి. అనేక గ్రామాల్లో రోగులు మంచం ఎక్కుతున్నారు. అనేకమంది వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

## యువకుడికీ ప్రాణ బిక్షపెట్టండి..

**జన సేన రాష్ట్ర కార్యాలయంకు తరలివచ్చిన సత్తెనపల్లి. వాసులు**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** యువకుడికి ప్రాణ భిక్ష పెట్టాలని సత్తెనపల్లి వాసులు వేడుకున్నారు. ఆపన్న హస్తం అందించాలని వేడుకొనటానికి పెద్ద ఎత్తున మంగళగిరి జనసేన కార్యాలయానికి తరలి వచ్చారు. చల్లా సురేష్ (19)తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక వెంటనే తనూ చనువుచాలించాలని ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే కుటంబ సభ్యులు వెంటనే గుంటూరు తులసి హాస్పటల్ లో చేర్పించినప్పటికి సేవించిన ర్యాట్ పాయిజన్ వలన లివర్ డామేజ్ అయినది. తప్పక లివర్ ట్రాన్స్ ప్లాంట్ చేయాల్సిన పరిస్థితి. కడుపేదరికం . సుమారు నలభై లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పటంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను వేడుకోవాలని మంగళగిరి లోని జనసేన రాష్ట్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ స్పందించి తగు సహాయం అందించాలని కోరుతున్నారు.

## నేడు దేవస్థాన భూములకు బహిరంగ వేలము

**పెదకాకాని మేజర్ న్యూస్:** శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థాన హక్కు భుక్తములలో ఉన్న గుంటూరు జిల్లా చేబ్రోలు మండలము వీరనాయకునిపాలెం గ్రామ శివారు సర్వే.నెం. 561, 566/1ఎ మరియు 566/3బి లోని య.1-70, య.4-00, య.2-70, య.5-00, య.2-58, య.2-00, సెంట్లకు మాగాణి భూమికి, దేవరాయబొట్లవారిపాలెం గ్రామ సర్వే నెం.23ఇ య.0.50 సెంట్ల మాగాణి భూమికి 2వ పర్యాయము ది.29-06-2024 శనివారము ఉదయం గం.11-00 ల నుండి దేవాదాయ ధర్మాదాయశాఖ ఉప కమీషనరు, గుంటూరు వారు లేక వారి అనుమతి పొందిన అధికారి వారి సమక్షమున దేవాలయ కళ్యాణమండపము నందు ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారిచే మూడు (3) సంవత్సరముల కాలపరిమితికి అనగా2024-2025, 2025-2026 మరియు 2026-2027 వరకు ముందస్తు కౌలు మక్తా చెల్లించు విధముగా బహిరంగ వేలము పాటలు నిర్వహించబడునని దేవస్థాన ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

## భూ సంస్కరణల చట్టం ఘనత పీవికే దక్కుతుంది

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సాంబశివుడు**



**తెనాలి,మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూ సంస్కరణలు చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని పీవి నరసింహారావుకే దక్కుతుందని తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి పీవి నరసింహారావు 103వ జయంతి సందర్భంగా పట్టణంలోని స్వరాజ్ టాకీస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1968-1969 సమయంలో బ్రాహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి క్యాబినెట్ లో విద్యా శాఖ మంత్రిగా 7,10 తరగతులకే పరీక్షలు నిర్వహించి గతంలో ఉన్న ప్రతి తరగతికి పరీక్షలు ఉండే సిద్ధాంతాన్ని లేకుండా చేశారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు భూ సంస్కరణలు చట్టం తీసుకువచ్చిన ఘనత ఆయ నకే దక్కుతుందన్నారు.ఆయన ప్రధానమంత్రిగా చేయడం తెలుగు వాడిగా ప్రతి ఒక్కరు గర్వించాలని ఆయన ఆశయాలను ప్రతి తెలుగు వాడు నెరవే ర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిజిపిద్వారక తిరుమల రావును అభినందించిన వల్లంరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత మూడు దశాబ్దాలుగా, నిబద్ధతో, అవినీతి రహితంగా నిజాయితీ గా కృషి చేస్తున్న ద్వారక తిరుమల రావు ఐపియస్ గార్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర డిజిపిగా నియమించడం హర్షణీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ రాత్రి తాడేపల్లి లోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపి ద్వారక తిరుమల రావుని కలిసి శాలువ కప్పి, గాంధీజీ చిత్రపటాన్ని బహుకరించి, బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో బహిరంగ మద్య సేవనాన్ని అరికట్టడానికి కృషి చేయాలని డిజిపి ని కోరారు. మద్యం త్రాగి వాహనాలు నడపడంతో రోడ్ ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి టోల్ గేట్ వద్ద బ్రీత్ ఎనలైజర్స్ లను వినియోగించి ర్యాండం గా డ్రైవర్లను పరీక్షించడం ద్వారా రోడ్ ప్రమాదాలు తగ్గించ వచ్చునని వివరించారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో వందలాది ఎకరాలలో గంజాయిని సాగు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఒరిస్సా ప్రభుత్వ తోడ్పాటుతో యుద్ధ ప్రాతిపదికన గంజాయి సాగును ధ్వంసం చేయాలని కోరారు. చెక్ పోస్టులు పెంచి గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పానీయాలపై ఉక్కు పాదం మోపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రూపొందించగలమని తెలిపారు. రాష్ట్రంలో అక్కడక్కడా నాటు సారా, కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని గుర్తించి, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి, నాటు సారా, కల్తీ కల్లును నిర్మూలించాలని కోరారు. ఈ సూచనలతో అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన డిజిపి ద్వారక తిరుమల రావు సానుకూలంగా స్పందించారు. డ్రగ్స్, గంజాయి, నాటు సారా, కల్తీ కల్లు నిర్మూలనకు కృషి చేస్తామని, బహిరంగ మద్య సేవనాన్ని నిర్మూలిస్తామని, టోల్ గేట్ల వద్ద బ్రీత్ ఎనలైజర్స్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

# గోవాడ హనుమంతరావు 13వ వర్ధంతి వేడుకలు



**మంగళగిరి,టౌన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శివాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గోవాడ గోవాడ హనుమంతరావు 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మొదటి ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో గోవాడ హనుమంతరావు చేసిన సేవలను కొనియాడారు. హనుమంతరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారథి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ , మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాక మాధవరావు గౌడ్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు (కృష్ణబలిజ) అన్నం నాగబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గాదె పిచ్చిరెడ్డి,వెలగపాటి విలియం, గోవాడ రవి, కోసూరి రాజశేఖర్, అబ్దుల్ మజీద్, తిరువీధుల బాపనయ్య, రేఖా సుధాకర్ గౌడ్ ,మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్స్ రంగిశెట్టి నరేంద్ర, పల్లపు పిచ్చయ్య, పార్లమెంటు పద్మశాలికార సమితి సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు ,జొన్నాదుల బాలకృష్ణ , చింత వెంకటేశ్వరరావు, చావలి ఉల్లయ్య యాదవ్ , వడ్డెరపు ప్రసాద్ ,జొన్నాదుల వెంకట రామాంజనేయులు, తిరుమల శెట్టి హనుమంతరావు, బిట్ర నాగరాజు, పొట్లబత్తుల నరసింహారావు, సింహాద్రి రామారావు, కుక్కమల్ల స్వామి, నల్గొండ పరమేశ్వరరావు ,దానబోయిన రామరాజు, పందేటి తిరుపతయ్య, బూదాటి శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణ, తాడిబోయిన వెంకటేశ్వరరావు, దివి పిచ్చయ్య, కౌతవరపు శ్రీనివాసరావు,తెలుగు మహిళ నాయకురాలు సింహాద్రి బేబీ రాణి, దివిలక్ష్మి, ఎలమంచిలి పద్మజ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ రోడ్డు మూసివేత

**గత మూడు నెలల నుంచి అధికారులకు పిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదు**

**చేసేదేమీ లేక సబ్ కలెక్టర్ ని ఆశ్రయించిన బాధితుడు శ్రీనివాస్**



**తెనాలి,మేజర్ న్యూస్:** పంచాయతీ రోడ్డులో అనుమతులు లేకుండా గ్రావెల్ తోలి మాకు ఇబ్బంది కలిగించే వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితుడు గాజుల శ్రీనివాస్ వాపోయారు.బాధితుడు శుక్రవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత 50 ఏళ్లకు పైగా కొలకలూరు గ్రామంలో జీవిస్తున్నామని తెనాలి గెయిటి హాల్ లో ఆపరేటర్ గా పని చేస్తానని గ్రామంలో మాకు 5 సెంట్ల స్థలం కలదన్నారు.పూరిల్లుగా ఉన్న మా గృహాన్ని కూల్చివేసి డాబా నిర్మించేందుకు సిద్ధమైతే మా ఇంటికి ఎదురుగా ఉన్న వారు పంచాయతీ రోడ్డుకి అడ్డంగా గ్రావెల్ తోలించి మేము గృహం నిర్మించేందుకు సామగ్రి,కాలి నడకకు,దారికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఈఓఆర్డి,ఎమ్మార్వో తదితర అధికారులకు గత మూడు నెలల నుంచి చెప్తున్నానని పట్టించుకుపోవడంతో చేసేదేమీ లేక సోమవారం సబ్ కలెక్టర్ కి పిర్యాదు చేశానని తెలిపారు.మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని మా యందు దయ ఉంచి సమస్యను పరిష్కరించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలంలో జులై 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బాధ్యతగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని ఎంపీడీవో ఆదినారాయణ రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 4701 మంది అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 7 వేలు, దివ్యాంగులకు రూ.15 వేలు చొప్పున అందించాల్సి ఉందని పేర్కొన్నారు. పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఉదయం 6 నుంచి 10 గంటల లోగా పింఛన్ పంపిణీ పూర్తి చేయాల్సి ఉందని వివరించారు. అందుబాటులో లేని వారికి మరుసటి రోజు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఎంపీడీవో వివరించారు. కార్యక్రమంలో పిఓపిఆర్డి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బయట వ్యక్తులకు కౌన్సిల్ లోపలికి అనుమతి లేదు : కమిషనర్ షమ్మీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగేటప్పుడు కేవలం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాత్రికేయులకు మాత్రమే లోపలికి ప్రవేశ అనుమతి ఉంటుందని బయట వ్యక్తులకు అనుమతి ఉండదని మున్సిపల్ కమిషనర్ షమ్మీ తెలిపారు నేడు జరిగిన కౌన్సిల్ సమావేశానికి చైర్ పర్సన్ లక్ష్మీ తులసి భర్త సాంబశివరావు లోపలికి రాలేదని వెల్లడించారు. చైర్ పర్సన్ కార్యాలయంలో ఉన్నపుడు మాత్రమే వారి భర్త రావాలని ఆమె లేకుండా విడిగా ఆయన రావడానికి వీలు లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయంలోకి వచ్చిన ఎడల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ వారి ఆదేశాల మేరకు అధికారులు అందరూ పనిచేస్తరని చెప్పారు.

## సీఎం చంద్రబాబు కలిసిన కొమ్మలపాటి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కలిసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్. పల్నాడు జిల్లా లో పలు అంశాలపై ముఖ్యమంత్రి తో చర్చించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్.

## ప్రశాంత పల్నాడుకు పిన్నెల్లి అరెస్టు తొలి అడుగు మాత్రమే : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రశాంత పల్నాడు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌లో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు తొలి అడుగు మాత్రమే శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు.మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు అనంతరం పరిణామాలపై జీవి శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదెబ్బతో పల్నాడును సొంత జాగీరుగా, మాఫియా అడ్డాగా చేసుకున్న రౌడీమూక ఆటకట్టిందన్నారు. పచ్చునిపల్లెల్లో ఫ్యాక్షన్ నెగళ్లు ఎగదోసిన పిన్నెల్లి,మిగిలిన పరివారం సహా ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు.అరాచాక వైకాపా సర్కారు పోవడంతో శాంతిభద్రతలకు తిరిగి మంచిరోజులు వచ్చాయని,పోలీసులు తమ పని తాము చేసుకోవచ్చని పిన్నెల్లి అరెస్టుతో స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లైందన్నారు.అయిదేళ్లుగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని పిన్నెల్లి ఎన్నో నేరాలు,ఘోరాలకు పాల్పడ్డారని వాటన్నింటికీ శిక్షలు పడితే జీవిత కాలం అతడు జైలు నుంచి బయటకు వచ్చే అవకాశమే లేదన్నారు.ఇవే నేరాల్లో సాధ్యమైనంత త్వరలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డిని కూడా కటకటాల పంపడం ఖాయమన్నారు.మైనింగ్ అక్రమాలు, సహజవనరుల లూటీతో పాటు మాచర్ల నియోజక వర్గం మొత్తం వ్యాపారులు, సామాన్యులను బెదిరించి పిన్నెల్లి చేసిన ఘోరాలపైనా సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్కమాచర్ల నియోజకవర్గంలోనే పిన్నెల్లి గడిచిన ఐదు ఏళ్లలో రెండు వేల కోట్ల రూపాయలకు పైగా దోపిడీ చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయన్నారు.అతడి వల్ల నష్టపోయిన స్థానిక బాధితులు ఇప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి తమ బాధలు చెప్పుకోవచ్చ న్నారన్నారు. వీటన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై పిన్నెల్లి సోదరులు సాగించిన మారణకాండపై ఇకనైనా కఠినచర్యలు తీసుకోవాలని,తగిన సెక్షన్ల కింద కేసులు పెట్టాలని జీవి పోలీసులకు విజ్ఞప్తి చేశారు.పల్నాడు జిల్లా తెలుగుయువత జిల్లా కార్యదర్శి శివపై దాడికి సంబంధించి కేసు పెట్టినట్లే గతంలో పిన్నెల్లి చేసిన దారుణాలన్నింటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నడిరోడ్డుపై గొంతుకోసి చంపిన తెలుగుదేశం కార్యకర్త తోటచంద్రయ్యకు ఇకనైనా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తద్వారా నేరం చేసినవాడు ఎంత పెద్దవాడైనా, ఎప్పటికైనా చట్టం చేతికి చిక్కడం ఖాయమని,చట్టబద్ధ పాలన తిరిగి నెలకొందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలన్నారు.

# ఎమ్మెల్యే సందర్శనతో పారిశుధ్యం మెరుగు





**వినకొండ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ డిపో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం ఆర్టిసి డిపోను సందర్శించారు. మరుగుదొడ్లు, మూత్ర విసర్జనల వద్ద డ్రైనేజీలో మురుగునీటి పారుదల లేక నిలిచిపోయి తీవ్ర దుర్గంధ వెదజల్లుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన గుర్తించారు. వెంటనే పారిశుద్ధ్య మెరుగు చర్యలకై మున్సిపల్ అధికారులను ఆదేశించారు. 24 గంటల లోపే పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీలో పూడికలు తీయించి, మరుగుదొడ్లు, మూత్ర విసర్జన ప్రాంతాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి దుర్గంధం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే జీవీ రాకతో ఆర్టీసీలో పారిశుద్ధ్య మెరుగు జరిగిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వర్ణ నాగరాజుకు అమెరికా హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

**నరసరావుపేట మేజర్ న్యూస్**

సేవా కార్యక్రమాలు చేస్తూనే సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు మా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించి బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పేదలకు యాచకులకు రాత్రి వేళ ఆహారం అందించి ఆకలి తీరుస్తున్న స్వర్ణ నాగరాజు సేవలను గుర్తించిన అమెరికాకు చెందిన హెలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ (హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లో యూనివర్సిటీ కి చెందిన శాఖ భవనంలో స్వర్ణ నాగరాజు ను యూనివర్సిటీ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ సత్కరించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. నేటి యువకులు స్వర్ణ నాగరాజును స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో



భాగంగా రాత్రి సమయంలో బయట తిరిగే క్రమంలో యాచకులు, ఏ ఆధారం లేని వృద్ధులు పడుతున్న అవస్థలు చూసి ఆవేదనకు గురయ్యానని రాత్రి సమయంలో ఆహారం దొరకక నీటితో కడుపు నింపుకుంటున్న యాచకుల దయనీయ పరిస్థితి కలిచి వేసిందన్నారు. కొద్ది పాటి ఆదాయం మొత్తాన్ని యాచకుల ఆకలి తీర్చేందుకు వెచ్చిస్తున్నానని గమనించిన మిత్రులు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో వైరల్ చేశారని గుర్తించిన హెచ్.ఎస్.సి యూనివర్సిటీ తనకు డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. డాక్టరేట్ దక్కడం సేవా కార్యక్రమాల పట్ల బాధ్యతను మరింత పెంచిందన్నారు. గౌరవ డాక్టరేట్



రావడానికి సహకరించిన యూనివర్సిటీకి, సెలక్షన్ కమిటీకి, అవార్డు అందించిన పెద్దలకు నేను చేస్తున్న సేవ కార్యక్రమలకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి





**మాచర్ల ప్రతినిది, మేజర్ న్యూస్ :** యువకులు క్రీడా స్ఫూర్తితో తమలో దాగివున్న ప్రతిభను నైపుణ్యాన్ని వెలికి తీసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని బంగ్లా క్రికెట్ మైదానంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని క్రికెట్ బ్యాట్ చేతబట్టి ఆటలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 1,3318 రెండో బహుమతి 93,318 మూడో బహుమతి 63,318 నాలుగో బహుమతిగా 33,318 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పదివేల రూపాయలు బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాష అక్కిరెడ్డి నాగూర్ భాష ఓర్సు క్రాంతి రామ టాకీస్ జానీ ఖాజా కుమార్ మదీన్ లాలా వినోద్ శ్రీ వాత్సవ్ కరీం సమీర్ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దశ దిశ మార్చేది విద్యే..





పెదకూరపాడు మేజర్ న్యూస్ : అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ నందు జరిగిన ప్రభుత్వ పాఠశాల యందు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసి వారిని ఉద్దేశించి మాట్లాడిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. చదువుతోపాటు బాల బాలికల్లో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాల పెంపుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. పది

- **పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం**
- **విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తాం**
- **విద్యతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.**
- **స్కూల్ విద్యార్థులకు కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

పూర్తి చేసుకొని కళాశాల విద్యకు వెళ్లే విద్యార్థులు సుశిక్షితులుగా పూర్తిస్థాయి పరిజ్ఞానంతో బయటకు వెళ్లేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం సమకూర్చిన స్టూడెంట్స్ కిట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలన్నారు. అమరావతి మండలంలో మొత్తం 4000 మంది విద్యార్థులకు తొమ్మిది రకాల విద్యా సామాగ్రి తో కూడిన కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ ని దుశాలవా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యాధికారులు మరియు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య నియంత్రణకు చర్యలు

**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో పరిశుద్ధ మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఏవి రంగనాయకులు అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ వైద్య అధికారులతో డెంగ్యూని నివారిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యాధికారులు ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు.వచ్చేది వర్షాకాలం కావున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో నిల్వ ఉండే నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డ్రైనేజీని శుభ్రపరిచి దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి నాగేంద్రబాబు, సిడిపిఓ అరుణ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## ఎస్వీ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బొల్లపల్లిలో ఎస్వీఆర్ చారిటీ మొబైల్ క్యాంటీన్ ద్వారా మొదలుపెట్టిన అన్నదాన కార్యక్రమం ఎంతో మంది ప్రజల మనలను పొందుతుంది.గత 137 రోజులుగా నిర్విరామంగా ఈ చారిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంది.బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు స్థాపించి ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లి గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వాటిలో భాగంగా మండల కార్యలయం వద్ద ప్రారంభించినా నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ 137 వ రోజుకి చేరింది.ఈసందర్భంగా చారిటీ వ్యవస్థాపకులు పోక వెంకట్రావు మాట్లాడుతూ కుల,మత,ప్రాంత,పార్టీలకు అతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు,శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు అన్నాడు.ఇదేవిధంగా ఇకముందు కూడా ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతూనే ఉంటుందన్నారు.ఇది కాక అదనంగా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చి విద్యాదానం,రక్తదానం కార్యక్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.



# గ్యాస్ ఏజెన్సీల బలవంతపు వసూళ్లు ఆపాలి





**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భారత్ గ్యాస్ కంపెనీ తమ చేతివాటాన్ని చూపించి 300 రూపాయలు ఇచ్చి గ్యాస్ పైప్ కొంటేనే కేవైసీ చేస్తామని ప్రజలను పీడిస్తున్నారని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఉలవపూడి రాము ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వివరాల్లోకి వెళితే శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు వినుకొండ భారత్ గ్యాస్ కంపెనీ వద్ద గుంపుగా జనాలు ఎండలో కూర్చొని ఉండగా అటువైపుగా వస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము వారి వద్దకు వెళ్లి విషయం ఏంటని అడిగారు.దానికి వారు అయ్యా మేము గత రెండు రోజులుగా ఈ గ్యాస్ కంపెనీ చుట్టూ తిరుగుతూ ఉన్నాము అయినా మమ్మల్ని పట్టించుకోవటం లేదు తలుపులు వేసుకొని వాళ్ళ లోపల కూర్చుని ఉన్నారు.నడి ఎండలో మేము అంధరము పాడికాపులు కాస్తున్నామని, కనీసం మంచినీళ్లు సప్లైకూడా లేదు అని రాముకి మొరపెట్టు కున్నారు. అంతేకాకుండా

- **గ్యాస్ పైపు కొంటేనే ఈ కేవైసీ చేస్తాం అంటున్న వినుకొండ భారత్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం**
- **ఆందోళన దారి పడుతున్న కస్టమర్లు**
- **జీవో కాపీ చూపించండి అంటున్న ప్రజా సంఘాల నాయకులు**

300 రూపాయలు ఇచ్చి మీరు పైపు కొనుక్కుంటే మీకు ఈ కేవైసీ చేస్తాం లేకపోతే లేదు అని డిమాండ్ చేస్తున్నారని తెలియజేశారు.గతంలో రెండు నెలల క్రితమే మా ఊరికి మా ఇల్లు దగ్గరికి వచ్చి పైపు కొనుక్కోవాల్సిందేనని కొత్త పైపుని మా అందరికీ ఇచ్చారు మా దగ్గర 250 రూపాయలు డబ్బులు తీసుకున్నారని వారు మొరపెట్టుకున్నారు. రెండు నెలలు కాకముందే మళ్లీ గ్యాస్ పైపు తీసుకోండి అని చెప్తున్నారు. మేము మొన్ననే తీసుకున్నాం అన్న మా మాట ఎవరు వినటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.అది విన్న రాము వెంటనే వినుకొండ మండల తాహాసిల్దార్ గారి దృష్టికి ఫోన్లో తీసుకెళ్లడం జరిగింది.అక్కడనుండి కస్టమర్లు తో కలిసి తా హాసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి ఆయనకి విషయాన్నంతా వివరించడం జరిగింది.ఆయన సంబంధిత భారత గ్యాస్ కంపెనీ వారితో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించ వలసిందిగా ఆయన చెప్పడం జరిగింది. రాము మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీగా మేము ఒకటే గ్యాస్ కంపెనీ యజమానులకు చెప్పడం జరుగుతుంది ప్రజలకు ఇష్టమై తీసుకుంటే గ్యాస్ పైపు ని ఇవ్వండి తప్ప బలవంతంగా వారి అంటకట్టాలని చూడొద్దని అన్నారు. కస్టమర్ల వద్ద నుండి వసూలు చేస్తున్నారని తెలిసిందని వీటన్నిటి పైన రేపు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఎవరైతే చట్టాన్ని అతిక్రమించి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారో వారి గ్యాస్ కంపెనీ లైసెన్సులు రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు సిపిఐ నాయకులు కాపురం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ ని కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్



**గురజాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన ఆర్‌జేడీ లింగేశ్వర్ రెడ్డి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పెదకూరపాడును ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉపాధ్యాయుల పైఉందని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేసినప్పుడు మాత్రమే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన అభిలసించాడు. పాఠశాల విద్యార్థి, విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టం సమీక్షలో పాల్గొన్న ఆర్డీఓ మురళీకృష్ణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్డీవో కార్యాలయంలో సబ్ డిస్టిక్ లెవెల్ మల్టి మెంబెర్స్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఆర్డీవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి సి పి ఎన్ డి టి సత్తనపల్లి డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఉన్న అన్ని హాస్పిటల్లో పిసిపిఎన్డిటి చట్ట నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. స్కానింగ్ రూముల్లో పాటించవలసిన అన్ని నియమాలు పాటించాలన్నారు. నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని పలు ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీల్లో డాక్టర్ శాస్త్రి గమనించిన విషయాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ తో పాటు జిల్లా ఇమ్మనైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి పలువురు వైద్యులు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో తీర్పు - ఏడాది జైలు శిక్ష

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొత్తపల్లి రమేష్ బాబు దగ్గర వట్టిచెరుకూరు మండలం పుల్లడికుంట గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ వలీ గతంలో 10 లక్షలు అప్పు తీసుకుని 10 లక్షల రూపాయల చెక్కును రమేష్ కు ఇవ్వడం జరిగింది. ఆ చెక్కును యూనియన్ బ్యాంకులో వేయగా బౌన్స్ అవడం వలన పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రమేష్ మస్తాన్ పై కేసు వేశాడు. ఈ క్రమంలో శుక్రవారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి మురళి గంగాధర్ రావు ముద్దాయికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.

## బాల బాలికలు బడిలో ఉండాలి : హెచ్ ఎం రామకృష్ణారెడ్డి



**ఈపూరు మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ప్రధానోపాధ్యాయులు ఎన్ రామకృష్ణారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఈపూరు హై స్కూల్ నుండి గ్రామంలోని ప్రధాన వీధుల్లో నేను బడికి పోతా కార్యక్రమం పై పిల్లలకి అవగాహన కల్పిస్తూ శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలు వెళ్లాల్సింది పనికి కాదని బడికి అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికమైన భోజనం, పుస్తకాలు, బట్టలతో కలిపి అన్ని ఉచితంగానే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు. పెద్దకూరపాడు మండలంలోని రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో కారంపూడి భాగ్యలక్ష్మి,రాజశేఖర్ దంపతుల కుమార్తె అలెక్స గ్రేస్ పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆర్భాటాలకు తావివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి జన్మదినాన్ని నిర్వహించుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. జోష్ పినమ్మ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన అలెక్సా గ్రేస్ తండ్రి పిడుగురాళ్ల శాఖా గ్రంధాలయ ఇంచార్జ్ లైబ్రేరియన్ రాజశేఖర్,నాయనమ్మ ఎస్ డబ్ల్యు కాలేజ్ హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్ రాణిమ్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలమనేని సాంబశివరావు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబులు పాల్గొన్నారు.

### కౌలుదారుని హక్కుపత్రాలపై

# రైతులకు అవగాహన

**మాచవరం మేజర్ న్యూస్ :** మండలంలోని మోర్జంపాడు గ్రామంలో కౌలు దారుని హక్కు పత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మోర్జంపాడు అగ్రికల్చర్ అసిస్టెంట్ జి. మణిదీప్తి మాట్లాడుతూ ఈ సంవత్సరం పొలం కౌలుకు చేసే ప్రతి ఒక్క రైతు రెవెన్యూ శాఖ వారి జారీ చేసే పంట సాగు హక్కు కార్డు పొందాలని సూచించారు. కౌలు రైతుకార్డు వలన పండించిన పంటకు పంటకు మద్దతు ధరకు అమ్ముకునే వీలు ఉంటుంది .బ్యాంకు ద్వారా పంట రుణాలు పొందే సదుపాయం ఉంటుంది పంట బీమా పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ అందుతుందని సూచించారు. వీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ పొలం పాస్ బుక్ జిరాక్స్ పొలం ఓనర్ ఆధార్ జిరాక్స్ మరియు కాలు రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కౌలు రైతు యొక్క పాస్ ఫోటో తీసుకొని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాని లేదా విలేజ్ రెవెన్యూ అధికారిని గాని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు ,రైతులు పాల్గొనడం జరిగింది.



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని పి. వి నరసింహారావు 103 వ జయంతి సందర్భంగా నేడు పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయం లో నర్సరావుపేట బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ముత్తనపల్లి శివకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధాని గా పి వి నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. నర్సరావుపేట బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి కె.వి.పురుషోత్తమరావు మాట్లాడుతూ, భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడటానికి పీ వీ నరసింహారావు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం కోశాధికారి విష్ణుభొట్ల మధు, శారదా స్మార్త పురోహిత సంఘం అధ్యక్షులు కోట సుబ్రహ్మణ్యం, కోట సాంబశివరావు, బొగ్గరం కుమార్, కాశీనాథుని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఘనంగా పూరేటి సంస్మరణ సభ

**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాద సంఘం ప్రెసిడెంట్ కెఎస్ఎంవి నాయుడు అధ్యక్షతన పురేటి శ్రీనివాసరావు సంస్మరణ సభ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. తొలత న్యాయవాదులందరూ శ్రీనివాసరావు అకాల మరణానికి సంతాపం తెలియజేశారు. అనంతరం సీనియర్ న్యాయవాది నల్లమోతు రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాసరావు మరణం తిరని లోటు అని అది ఎవరు భర్తీ చేయలేరని తెలియజేస్తూ వారి మృతికి సంతాపం తెలియజేశారు. పి జె లూకా మాట్లాడుతూ అందర్నీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి ని కోల్పోవడం చాలా బాధాకరమని,నవ్వుతూ అందరిని కలుపుకుపోయే వ్యక్తి అని ఆయన లేని లోటు తీరనిది అని అన్నారు. ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ అందర్నీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి అకాల మరణానికి చింతిస్తూ సంతాపం తెలియజేశారు. పలువురు సీనియర్,జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ పురేటి శ్రీనివాసరావు పెదప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వాళ్ళ యొక్క సాధక బాధకాలు తెలుసుకుంటూ వాళ్లకి న్యాయం జరిగేటట్లు చూస్తారని తెలియజేశారు. వారి యొక్క కుటుంబ సభ్యులకి



వినుకొండ న్యాయవాద సంఘం తరఫున ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కుటుంబానికి న్యాయవద సంఘం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్,ట్రెజరర్ చీమకుర్తి బ్రహ్మం, పొట్లూరి సైదారావు, తెలగంశెట్టి హనుమంతరావు, ఎలవర్తి శ్రీనివాసరావు, ముట్లూరు ఎలిషా బాబు,ఎస్ కె సిద్దయ్య, భీమవరపు శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు,మారెళ్ళ సీతారామాంజనేయులు, వడ్లమాని అమర్ బాబు, కాళంగి చెన్నయ్య తదితర న్యాయవాదులు పాల్గొని ఈ సంతాప కార్యక్రమం నిర్వహించారు.

# అత్యాచారం కేసులో 24 గంటల్లోనే ముద్దాయిల పట్టివేత





**పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, కారెంపూడి మండలం, ఒప్పిచెర్ల గ్రామంలో ఒంటరి మహిళ పై అత్యాచారం, హత్య మరియు దొంగతనం కేసు ను చేధించిన పల్నాడు జిల్లా పోలీసులు. గుంటూరు రేంజ్ ఐ.జీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ మరియు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో సంక్లిష్ట కేసును చేధించిన పల్నాడు జిల్లా పోలీసులు మృతురాలు తను నివాసం ఉండే ఇంట్లోనే చిన్న కిరాన షాపు పెట్టుకొని అప్పుడప్పుడు అక్రమంగా మద్యం విక్రయిస్తూ భర్తతో ఉన్న గొడవల నేపథ్యంలో ఒంటరిగా జీవిస్తూ ఉన్నది. అక్రమంగా మద్యం అమ్మిన కారణంగా గతంలో ఆమెపై కారెంపూడి పోలీసు వారు కేసు కూడా నమోదు చేయటం అయినది. మృతురాలికి ఉన్న మరొక ఇంటిని మొదటి ముద్దాయి అయిన బాబు నాయక్ కి అద్దెకు ఇవ్వటం జరిగింది. ఈ క్రమంలో ఆమె వద్ద అప్పుడప్పుడు మందు తాగడానికి వెళ్తూ ఉంటాడు 26.06.2024వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో బాబు నాయక్ మరియు అతనికి బంధువు అయినటువంటి బాలు నాయక్ లు ఇద్దరు మృతిరాలి వద్దకు మందు తాగడానికి వెళ్ళిన సమయంలో ఆమె డబ్బులు లేనిది మందు ఇవ్వనని అనడంతో మృతిరాలికి మరియు ముద్దాయిలకు గొడవ జరిగినది. జరిగిన గొడవని మనసులో పెట్టుకున్న ముద్దాయిలు ఆమెను తలపై పప్పుగుత్తి తో కొట్టి, వెనుక గదిలోకి తీసుకుని వెళ్లి, అపస్మారక స్థితిలో ఉన్న ఆమెపై అవకాసం చూసుకొని ఇరువురూ అత్యాచారం చేసి ఆమె చెవులకు ఉన్న కమ్మలను బలవంతంగా తీసుకొని, షాపులో ఉన్న కొంత డబ్బుని దొంగతనం చేసుకొని వెళ్లినట్లుగా పోలీసులు వివరించారు

ఈ కేసులో ముద్దాయిలను గుర్తించుట మరియు పట్టుకొనుటకు పల్నాడు ఎస్పీ పర్యవేక్షణలో 5 టీములను ఏర్పాటు చేసి, క్లూస్ టీం ను. డాగ్ స్క్వాడ్ నిదిన్ రంగంలోకి దించటం జరిగింది, తరువాత సీసీటీవీ అనాలసిస్, కాల్ డాటా ఎనాలసిస్ మరియు లోకల్ గా మృతురాలి వద్దకు వచ్చి మందు తాగే వాళ్ళ డీటెయిల్స్ మరియు లోకల్ ఏరియా నందుగల చెడు ప్రవర్తన కలిగిన వారిని మరియు ఆమెని చివరిగా ఎవరు కలిశారు అనే కోణంలో దర్యాప్తు చేసి ముద్దాయిలను గుర్తించి వారిరువురిని పట్టుకోవడం జరిగింది. ఇరువురూ నేరం చేసినట్లు అంగీకరించినారు. ఈ కేసును ఎంతో ప్రతిష్ఠత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీ లక్ష్మీపతి మరియు గురజాల డీఎస్పీ సి.హెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమర్థవంతమైన మరియు నేరాల కనుకోనుటలో నైపుణ్యం వున్న అధికారులు మరియు సిబ్బందితో ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటుచేసి, నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ నేర పద్ధతులు మరియు గతంలో జిల్లాలో జరిగిన నేరస్తుల నేర విధానం గురించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపించి, చుట్టుపక్కల చెడునడత కలిగిన వారి మీద ప్రత్యేక దృష్టి సారించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను చాకచక్యంగా కారంపూడి ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ మరియు వారి సిబ్బందితో తేది: 28.న కారంపూడి వినుకొండ రోడ్డులోని ఎన్ఎస్పి కాలువ వద్ద అరెస్ట్ చేసామని తెలిపారు. పట్టుకోనుటలో ప్రతిభ కనపరిచి, అత్యంత నైపుణ్యత ప్రదర్శించి నేరం జరిగిన 24 గంటలలోనే ముద్దాయిలను పట్టుకొన్న అధికారులు మరియు సిబ్బందిని పల్నాడు ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

## సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలంలోని పెదరెడ్డిపాలెం గ్రామం నందు గ్రామ సర్పంచి శ్రీ ఇంద్లమూరి రామారావు గారి అధ్యక్షతన వ్యవసాయ శాఖ వారు కౌలు రైతులకు మరియు భూయజమానులకు పంట సాగు హక్కు పత్రంపై సి సి ఆర్ సి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమము నందు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు కౌలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామములోని కౌలు రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పంట సాగు హక్కు పత్రమునకు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరినారు. తదుపరి గ్రామ రెవెన్యూ అధికారి గారు క్షేత్రస్థాయిలో ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రము ఇస్తామని తెలియపరిచినారు. మరియు పంట సాగు హక్కు పత్రం యొక్క ఉపయోగాలను కౌలు రైతులకు వివరించినారు. 50% సబ్సిడీ పైన పచ్చిరొట్ట విత్తనాలను గ్రామ సర్పంచి వారి చేతుల మీదగా రైతులకు అందజేసినారు. పంట సాగు హక్కు పత్రములను సర్పంచ్ చేతుల మీదగా కౌలు రైతులకు అందించినారు. ఈ కార్యక్రమము నందు గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి డి. శివ నాగిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. పవన్ కుమార్, గ్రామ రైతులు మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల పరిధిలోని రచ్చమలపాడు గ్రామానికి చెందిన సూదుల చిన్న మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మాచర్లలో నీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే చినమల్లయ్య ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని ఇంకా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఐఎం అధినేత నివాసంపై దాడిని ఖండించిన మౌలాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకులకు వత్తాసు పలుకుతూ, గాడ్సేను స్మరించే వారు, పొగిడే వాళ్లు దేశాన్ని పాలించవచ్చు కానీ, మన దేశానికి కు ఫ్రెండ్లీ దేశమైన పాలస్తీనాకు మద్దతుగా జై పాలస్తీన్ అన్నందుకు ఆకాశం ఊడిబడ్డట్లు రాద్ధాంతం చేసి తమ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై అర్ధరాత్రి దుండగులు దాడి చేయడం సిగ్గుమాలిన చర్యఅని, ఎంఐఎం పార్టీ పలానాడు జిల్లా నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి అభివర్ణించారు. ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై దుండగులు దాడి జరపడాన్ని శు క్రవారం పత్రిక ప్రకటనలో ఆయన ఖండించారు. గాడ్సే వారసులను దేశం నుంచి బహిష్కరించే దమ్ము ఉందా, కనీసం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. దేశం నుంచి ఇజ్రాయెల్ తో జరుగుతున్న యుద్ధంలో పాలస్తీనలో అమాయక ప్రజలు చనిపోతున్న నేపథ్యంలో యావత్తు ప్రపంచ వ్యాప్తంగావివిధ దేశాధినేతలు నేతలు, ప్రజాస్వామికవాదులు పాలస్తీనాకు మద్దతు పలక లేదా అనీ ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా విశ్వవ్యాప్తంగా ప్రజలు పాలస్తీనాకు మద్దతు పలికిన అంశాలు చూడలేదా, వినలేదా అని ప్రశ్నించారు. ఇదే కోణంలో తమ అధినేత సైతం జైపాలస్తీన్ అని ఉంటారని, ఇందులో తప్పు ఏముందన్నారు. దేశంలో ఎన్నో సమస్యలను పక్కనపెట్టి, ఈ అంశాన్ని భూతద్దంలో పెట్టి బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ లు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ దుమారాన్ని సృష్టించడం సిగ్గుచేటు అన్నారు. తమ అధినేత ఓవైసీ రాజీనామాను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని దళిత ముస్లింలపై బడుగు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని తమ అధినేత ఓవైసీ దేశంలోని పీడిత ప్రజల పక్షాన పార్లమెంట్ వేదికగా గొంతెత్తి ప్రశ్నించినందుకు, ప్రధాని మోడీ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు గతంలో ఆయన నివాసంపై దాడులు చేశారని, ఉత్తరప్రదేశ్ లో ఓవైసీ ప్రయాణిస్తున్న వాహనంపై కాల్పులు జరిపారని, ఇలాంటి పిరికిపందలు చేసే, తాటాకు చప్పుళ్లకు ఓవైసీ గొంతును నొక్కలేరన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎన్నికల కమిషనర్ కార్యాలయం సమీపంలో, విపక్ష పార్టీకి చెందిన ఎంపీ నివాసం పై వరుస దాడులు చేస్తున్నప్పటికీ, పోలీసు యంత్రాంగం దాడులను అరికట్టడంలో, నిఘా వర్గాలు పసిగట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ నివాసం వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## టీడీపీ తోనే బీసీల అభివృద్ధి సంక్షేమం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్. అనంతరం పల్లా శ్రీనివాసరావు గంగాధర్ తో మాట్లాడుతూ బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆయన అన్నారు. వివిధ సామాజిక వర్గాలకు డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి అన్ని విషయాలును పరిష్కరించే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.

## దేవస్థానం భూముల కవులు బహిరంగ వేలం



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఈపూరులోని వీరేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన దేవస్థానం భూముల కవులు బహిరంగ వేలంపాట లో మూడు లక్షల ఐదు వందల రూపాయలు వేలంపాట ద్వారా వచ్చిందని ఇనిమెళ్ళ గ్రూపు దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ అన్నారు.వీరేశ్వర స్వామి వారికి చెందిన 13 ఎకరముల 29 సెంట్లు లో 12 ఎకరంల 75 సెంట్లు భూములను 9 మంది రైతులు 3 లక్షల 500 రూపాయలకు పాట పాడారని, మిగిలిన 54 సెంట్ల భూమి కి వేలం పాటని అని వార్య కారణముల వలన నిలిపివేశామని ఆయన అన్నారు.గతంలో కంటే ఎన్నడూ లేని విధంగా భూముల వేలం పాటకు అధిక ఆదాయం వచ్చిందన్నారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసి మరిన్ని పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగేటట్లు చూస్తామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా "పల్లా శ్రీనివాస్" బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు , నన్నపనేని రాజకుమారి లు. వారు మాట్లాడుతూ బీసీల పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అని అందుకు నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బీసీ నాయకులు ఆ నాయకుడు చంద్రబాబు నాయుడు నియమించడమేనని తెలిపారు



# శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సామూహిక విష్ణుసహస్ర నామస్తోత్ర పారాయణ స్తోత్రం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, బొల్లేపల్లి లలితాంబ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి ప్రవచనం చేస్తూ పాలకులకు ప్రజలు సహకరించాలని, అమ్మవారిని స్తుతించడం ద్వారా భగవాన్ శంకరాచార్యుల వారికి విముక్తి కలిగిందన్నారు. అమరావతి ఆర్థిక సమస్యల నుండి విముక్తి కొరకు పారాయణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగనాయకమ్మ భాగవత గోష్టి బృందంచే కనకధారా, శ్రీలక్ష్మష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామాన్ని 108 సార్లు సామూహిక పారాయణం చేశారు.

# ఈనెల 30న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న బిఆర్ యస్వంత్ రావ్ అంబేద్కర్



కొల్లిపర,మేజర్ న్యూస్:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయాలని అంబేద్కరైట్ ది బుద్దీస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యాంద్రపాటి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పాతబొమ్మువానిపాలెంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ సభ ఈనెల 30 సాయంత్రం ఐదు గంటలకు జరగనుందని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలిపారు.ఈ విగ్రహావిష్కరణకు అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యస్వంత్ రావ్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నానన్నారు.సభకు ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్,చరిత్రకారుడు బొనిగల రామారావు,హై కోర్టు న్యాయవాది ఛందోలు శోభారాణి,ఏఎన్యూ ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి తదితరులు పాల్గొంటారని చెప్పారు.దావూలూరు అడ్డ రోడ్డు నుంచి సభ వరకు ర్యాలీ నిర్వహించామన్నారు.నాగార్జున కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కారుమంచి రవికుమార్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని తెలియజేసేందుకు నిర్వహించే కార్యక్రమం విజయవంతం కావాలన్నారు.విగ్రహావిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పిల్లి జయపాల్,తూమాటి అంబేద్కర్,దాసరి చినచంటిబాబు,పిల్లి నరసింహరావు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభమైన బడిబాట



**మేడికొండూరు మేజర్ న్యూస్:** తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం ఆధ్వర్యంలో ఐసిడిసిఐ అధికారిని ప్రసూన ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పేరేచర్ల లోని ఉర్దూ పాఠశాల అందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింటా తిరిగి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సాబిర అంగన్వాడి ఆయా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నుండి మొదటి తరగతి వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు

# ఫిరంగిపురం లో ఘనంగా కన్యకా పరమేశ్వరి మాత వార్షికోత్సవం...



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మరియు నగరేశ్వర స్వామి వార్ల ఆరవ వార్షికోత్సవ మహోత్సవములు ఫిరంగిపురం ఆర్యవైశ్య సంఘం వారిచే అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం అమ్మవారికి అభిషేకములు అనంతరం అమ్మవారి కళ్యాణం సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం పల్లకి సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ కు ఏర్పాట్లు పూర్తి...ఎండీఓ కె ప్రభాకర్ రావు

**మేడికొండూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పాలనాధికారిణి నాగలక్ష్మి ఆదేశాల మేరకు మేడికొండూరు మండలంలోని అన్ని గ్రామాల పింఛన్ దారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు పింఛన్ దారుల ఇంటి వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ అందజేస్తామని మేడికొండూరు ఎంపీడీవో ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడికొండూరు మండలం మండలంలో8.036 పింఛన్ దారులకు 5 కోట్ల 48 లక్షల 66,500 నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# ఆర్.వి.ఆర్ అండ్ జె.సిలో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా... ఆంధ్ర రాష్ట్రం మొత్తం విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు డైరెక్టర్ అఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ అండ్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చౌడవరంలోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వివిధ సందర్భాల్లో సంభవించే పలు రకాల విద్యుత్ ప్రమాదాలను గూర్చి ఆమె వివరిస్తూ, వాటి నుండి కాపాడుకొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు అధ్యాపకబృందానికి తెలియజేసారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ 1991 – 2015 మధ్య కాలంలో యునైటెడ్ అఫ్ స్టేట్స్ లోని వివిధ దేశాలలో విద్యుత్ ప్రమాదాల శాతం తగ్గుతూ ఉంటే.. మన దేశంలో విద్యుత్ ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటం బాధాకరమని, అవగాహనా లోపమే ఇందుకు ముఖ్య కారణమని అందుకోసం వాటిని నివారించేందుకు విద్యుత్ భద్రతా అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపడం జరుగుతుందని వివరించారు. ఇందులో విద్యార్థులు కూడా భాగస్వామ్యం వహించాలని, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ (ఏ ఐ) సాంకేతికతను ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లకు అనుసంధానంతో పలు దశల్లో జరిగే విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రక్రియ విధానం రూపొందించబోతున్నట్లు ఈ సందర్భం గా ఆమె వివరించారు. విద్యుత్ వినియోగంలో భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నియంత్రణ దిశగా విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అడ్వాన్స్ సేఫ్టీ ప్రొటెక్టర్ డివైజ్ లను ఆవిష్కరించాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ ,ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా తమ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొంటూ ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖా అధికారులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, గుంటూరు ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ వై .ప్రసాద్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ టెక్నికల్ వి.జయబాబు, గుంటూరు డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ పి. బాలకృష్ణ ,గుంటూరు వెస్ట్ డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ గీత, కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా: కె. చంద్రశేఖర రావు, డా: కె. రాధారాణీ, డా: స్వర్ణ శ్రీ, కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యర్థులకు త్రిపుల్ యస్ కార్యక్రమం నిర్వహిస్తాం

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు తూర్పు నియోజకవర్గం 15 వా వార్డు సంగడిగుంట చలమయ్య హై స్కూల్ నందు విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా.. నసీర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు త్రిపుల్ యస్ కార్యక్రమం రానున్న 3 నెలలో చదువుతోపాటు క్రీడలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం స్టడీ, స్పోర్ట్స్, స్కిల్స్ తూర్పు నియోజకవర్గంలో చేపడతామన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగి ఉన్నారు. స్కూల్స్ డెవలప్మెంట్ విషయంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,మినరల్ వాటర్, విద్యార్థులకు చదువుకొవటానికి ఎటువంటి అవసరతులు ఉన్నాయో వాటన్నిటి మీద దృష్టి సారించి అనేకమైనటువంటి మౌలిక సదుపాయాలను విద్యార్థులకు ఏర్పాటు చేస్తామన్నారు. చదువుకునే ప్రతి పేద విద్యార్థికి తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇస్తామన్నారు.ఒకవేళ ఒకే కుటుంబములో ముగ్గురు ఉన్నా కూడా ఒకొక్కరికి 15000 చొప్పున వారికి అందజేస్తామన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రతి తల్లి తండ్రి పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. కార్యక్రమం లో చలమయ్య కాలేజీ ప్రెసిడెంట్ శివ శంకర్ రావు,రామ కృష్ణ ప్రభు,బీజేపీ ఆధ్యక్షులు వనమా నరేంద్ర,వేములు జ్యోతి శ్రీనివాస్, రాఘవరావు,ప్రసాద్, సూర్య నారాయణ,గోళ్ల ప్రభాకర్ చిన్న బుజ్జి, మాలకొండయ్య,అంజయ్య ప్రసాద్, కరీముల్లా, పద్మనాభం, శ్రీనివాస్ రెడ్డి. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్!



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** శుక్రవార మంగళగిరిలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు మొహమ్మద్ నసీర్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకి మనం తోడుగా ఉండి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసిర్ కోరారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్,గోళ్ళ ప్రభాకర్,ఎల్లావుల అశోక్, మహంకాళి నరసింహారావు,వేల్చూరు కిరణ్,ఏడుకొండలు,మైనారిటీ నాయకులు కరీముల్లా,చిన్న బుజ్జి, తదితరులు కలిశారు.



# బిసిలకు మరోసారి పట్టం కట్టిన సీఎం చంద్రబాబు

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ యాదవ్ ను నియమించి చంద్రబాబు నాయుడు మరోసారి బీసీలకు పట్టంకట్టారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ జాతియ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన పల్లా శ్రీనివాస రావుకి ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు శాలువా కప్పి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యువకుడికీ ప్రాణ బిక్షపెట్టండి..

**జన సేన రాష్ట్ర కార్యాలయంకు తరలివచ్చిన సత్తెనపల్లి. వాసులు**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** యువకుడికి ప్రాణ భిక్ష పెట్టాలని సత్తెనపల్లి వాసులు వేడుకున్నారు. ఆపన్న హస్తం అందించాలని వేడుకొనటానికి పెద్ద ఎత్తున మంగళగిరి జనసేన కార్యాలయానికి తరలి వచ్చారు. చల్లా సురేష్ (19)తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక వెంటనే తనూ చనువుచాలించాలని ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే కుటంబ సభ్యులు వెంటనే గుంటూరు తులసి హాస్పటల్ లో చేర్చినప్పటికి సేవించిన ర్యాట్ పాయిజన్ వలన లివర్ డామేజ్ అయినది. తప్పక లివర్ ట్రాన్స్ ప్లాంట్ చేయాల్సిన పరిస్థితి. కడుపేదరికం . సుమారు నలభై లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పటంతో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను వేడుకోవాలని మంగళగిరి లోని జనసేన రాష్ట్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. డిప్యూటి సియం పవన్ కళ్యాణ్ స్పందించి తగు సహాయం అందించాలని కోరుతున్నారు.

## నేడు దేవస్థాన భూములకు బహిరంగ వేలము

**పెదకాకాని మేజర్ న్యూస్:** శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థాన హక్కు భక్తుములలో ఉన్న గుంటూరు జిల్లా చేబ్రోలు మండలము వీరనాయకునిపాలెం గ్రామ శివారు సర్వే.నెం.561, 566/1ఎ మరియు 566/3బి లోని య.1-70, య.4-00, య.2-70, య.5-00, య.2-58, య.2-00, సెంట్లకు మాగాణి భూమికి, దేవరాయబొట్లవారిపాలెం గ్రామ సర్వే నెం.23ఇ య.0.50 సెంట్ల మాగాణి భూమికి 2వ పర్యాయము ది.29-06-2024 శనివారము ఉదయం గం.11-00 ల నుండి దేవాదాయ ధర్మాదాయశాఖ ఉప కమీషనరు, గుంటూరు వారు లేక వారి అనుమతి పొందిన అధికారి వారి సమక్షమున దేవాలయ కళ్యాణమండపము నందు ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిచే మూడు (3) సంవత్సరముల కాలపరిమితికి అనగా2024-2025, 2025-2026 మరియు 2026-2027 వరకు ముందస్తు కౌలు మక్తా చెల్లించు విధముగా బహిరంగ వేలము పాటలు నిర్వహించబడునని దేవస్థాన ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

## భూ సంస్కరణల చట్టం ఘనత పీవికే దక్కుతుంది

**కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ డాక్టర్ సాంబశివుడు**



**తెనాలి,మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూ సంస్కరణలు చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని పీవి నరసింహారావుకే దక్కుతుందని తెనాలి కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి పీవి నరసింహరావు 103వ జయంతి సందర్భంగా పట్టణంలోని స్వరాజ్ టాకీస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1968-1969 సమయంలో బ్రాహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి క్యాబినెట్ లో విద్యా శాఖ మంత్రిగా 7,10 తరగతులకే పరీక్షలు నిర్వహించి గతంలో ఉన్న ప్రతి తరగతికి పరీక్షలు ఉండే సిద్ధాంతాన్ని లేకుండా చేశారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు భూ సంస్కరణలు చట్టం తీసుకువచ్చిన ఘనత ఆయ నకే దక్కుతుందన్నారు.ఆయన ప్రధానమంత్రిగా చేయడం తెలుగు వాడిగా ప్రతి ఒక్కరు గర్వించాలని ఆయన ఆశయాలను ప్రతి తెలుగు వాడు నెరవే ర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిజిపిద్వారక తిరుమల రావును అభినందించిన వల్లంరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత మూడు దశాబ్దాలుగా, నిబద్ధతో, అవినీతి రహితంగా నిజాయితీ గా కృషి చేస్తున్న ద్వారక తిరుమల రావు ఐపియస్ గార్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర డిజిపిగా నియమించడం హర్షణీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ రాత్రి తాడేపల్లి లోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపి ద్వారక తిరుమల రావుని కలిసి శాలువ కప్పి, గాంధీజీ చిత్రపటాన్ని బహుకరించి, బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో బహిరంగ మద్య సేవనాన్ని అరికట్టడానికి కృషి చేయాలని డిజిపి ని కోరారు. మద్యం త్రాగి వాహనాలు నడపడంతో రోడ్ ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి టోల్ గేట్ వద్ద బ్రీత్ ఎనలైజర్స్ లను వినియోగించి ర్యాండం గా డ్రైవర్లను పరీక్షించడం ద్వారా రోడ్ ప్రమాదాలు తగ్గించ వచ్చునని వివరించారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో వందలాది ఎకరాలలో గంజాయిని సాగు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఒరిస్సా ప్రభుత్వ తోడ్పాటుతో యుద్ధ ప్రాతిపదికన గంజాయి సాగును ధ్వంసం చేయాలని కోరారు. చెక్ పోస్టులు పెంచి గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పానీయాలపై ఉక్కు పాదం మోపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రూపొందించగలమని తెలిపారు. రాష్ట్రంలో అక్కడక్కడా నాటు సారా, కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని గుర్తించి, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి, నాటు సారా, కల్తీ కల్లును నిర్మూలించాలని కోరారు. ఈ సూచనలతో అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన డిజిపి ద్వారక తిరుమల రావు సానుకూలంగా స్పందించారు. డ్రగ్స్, గంజాయి, నాటు సారా, కల్తీ కల్లు నిర్మూలనకు కృషి చేస్తామని, బహిరంగ మద్య సేవనాన్ని నిర్మూలిస్తామని, టోల్ గేట్ల వద్ద బ్రీత్ ఎనలైజర్స్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

# గోవాడ హనుమంతరావు 13వ వర్ధంతి వేడుకలు



**మంగళగిరి,టౌన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శివాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గోవాడ గోవాడ హనుమంతరావు 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మొదటి ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో గోవాడ హనుమంతరావు చేసిన సేవలను కొనియాడారు. హనుమంతరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారథి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ , మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాక మాధవరావు గౌడ్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు (కృష్ణబలిజి) అన్నం నాగబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గాదే పిచ్చిరెడ్డి,వెలగపాటి విలియం, గోవాడ రవి, కోసూరి రాజశేఖర్, అబ్దుల్ మజీద్, తిరువీధుల బాపనయ్య, రేఖా సుధాకర్ గౌడ్ ,మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్స్ రంగిశెట్టి నరేంద్ర, పల్లపు పిచ్చయ్య, పార్లమెంటు పద్మశాలికార సమితి సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు ,జొన్నాదుల బాలకృష్ణ , చింత వెంకటేశ్వరరావు, చావాలి ఉల్లయ్య యాదవ్ , వడ్డెరపు ప్రసాద్ ,జొన్నాదుల వెంకట రామాంజనేయులు, తిరుమల శెట్టి హనుమంతరావు, బిట్ర నాగరాజు, పొట్లబత్తుల నరసింహారావు, సింహాద్రి రామారావు, కుక్కమల్ల స్వామి, నల్గొండ పరమేశ్వరరావు ,దానబోయిన రామరాజు, పందేటి తిరుపతయ్య, బూదాటి శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణ, తాడిబోయిన వెంకటేశ్వరరావు, దివి పిచ్చయ్య, కౌతవరపు శ్రీనివాసరావు,తెలుగు మహిళ నాయకురాలు సింహాద్రి బేబీ రాణి, దివిలక్ష్మి, ఎలమంచిలి పద్మజ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ రోడ్డు మూసివేత

**గత మూడు నెలల నుంచి అధికారులకు పిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదు**

**చేసేదేమీ లేక సబ్ కలెక్టర్ ని ఆశ్రయించిన బాధితుడు శ్రీనివాస్**



**తెనాలి,మేజర్ న్యూస్:** పంచాయతీ రోడ్డులో అనుమతులు లేకుండా గ్రావెల్ తోలి మాకు ఇబ్బంది కలిగించే వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితుడు గాజుల శ్రీనివాస్ వాపోయారు.బాధితుడు శుక్రవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత 50 ఏళ్లకు పైగా కొలకలూరు గ్రామంలో జీవిస్తున్నామని తెనాలి గెయిటి హాల్ లో ఆపరేటర్ గా పని చేస్తానని గ్రామంలో మాకు 5 సెంట్ల స్థలం కలదన్నారు.పూరిల్లుగా ఉన్న మా గృహాన్ని కూల్చివేసి డాబా నిర్మించేందుకు సిద్ధమైతే మా ఇంటికి ఎదురుగా ఉన్న వారు పంచాయతీ రోడ్డుకి అడ్డంగా గ్రావెల్ తోలించి మేము గృహం నిర్మించేందుకు సామగ్రి,కాలి నడకకు,దారికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఈఓఆర్డి,ఎమ్మార్వో తదితర అధికారులకు గత మూడు నెలల నుంచి చెప్తున్నానని పట్టించుకుపోవడంతో చేసేదేమీ లేక సోమవారం సబ్ కలెక్టర్ కి పిర్యాదు చేశానని తెలిపారు.మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని మా యందు దయ ఉంచి సమస్యను పరిష్కరించి మాకు న్యాయం చేయాలని కోరారు.

# పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలంలో జులై 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బాధ్యతగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని ఎంపీడీవో ఆదినారాయణ రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 4701 మంది అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 7 వేలు, దివ్యాంగులకు రూ.15 వేలు చొప్పున అందించాల్సి ఉందని పేర్కొన్నారు. పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఉదయం 6 నుంచి 10 గంటల లోగా పింఛన్ పంపిణీ పూర్తి చేయాల్సి ఉందని వివరించారు. అందుబాటులో లేని వారికి మరుసటి రోజు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఎంపీడీవో వివరించారు. కార్యక్రమంలో పిఓపిఆర్డి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్..!

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ గా రెచ్చిపోతున్న కేటుగాళ్ళ ఆట కట్టించారు గుంటూరు జిల్లా పోలీసులు..ఇద్దరు గజ దొంగలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి బంగారం,వెండి ఆభరణాలను స్వాదీనం చేసుకున్నారు.ఈ మేరకు శుక్రవారం మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా క్రైమ్స్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. జిల్లా సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజ్, మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ రవికాంత్ పర్యవేక్షణలో సీసీఎస్ సీఐ వెంకన్న చౌదరి, మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ క్రాంతి కిరణ్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రాత్రి సమయాల్లో ఇంటి తాళాలు పగలకొట్టి దొంగతనాలు చేసి తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తులు మంగళగిరి మండల పరిధిలోని ఎన్ఆర్ఐ సమీపంలో శుక్రవారం పోలీసులకి వచ్చిన పక్కా సమాచారం రావటంతో చాకచక్యంగా దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.నిందితులను విచారించగా మూడు రాష్ట్రాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైందని తెలిపారు.

**నిందితులపై కేసులు..:** దొంగతనాల్లో పట్టుబడిన నిందితులపై అనేక కేసులు నమోదైనట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు.ఇందులో గుంటూరు జిల్లా గోరంట్ల కి చెందిన చిల్లర సురేష్ పై సుమారుగా 50 కి పైగా కేసులు ఉన్నాయనీ,అదే విధంగా గుంటూరు జిల్లా పెదనందిపాడు కి చెందిన కిరణ్ పై 30కి పైగా కేసులు ఉన్నాయని తెలిపారు.ఇద్దరు కలసి ఎవరు లేని తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతుంటారని వెల్లడించారు. మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు ఇళ్లలో,కూసుమంచి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించినట్టు పేర్కొన్నారు..

**అభరణాలు స్వాదీనం...** నిందితుల నుండి సుమారు 29 గ్రాముల బంగారు,40 గ్రాముల వెండి ఆభరణాలను స్వాదీనం చేసుకొన్నట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు.ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించినట్టు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్,క్రైమ్ సిబ్బంది శంకర్,కిరణ్,నారాయణ, గుంటూరు సీసీఎస్ అధికారులు, సిబ్బంది తో పాటు మంగళగిరి రూరల్ పోలీసు సిబ్బంది రమేష్,సుబ్బారెడ్డి,రామకృష్ణ పాల్గొన్నారు..







- రాత్రి సమయాల్లో దొంగతనాలు
- ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పట్టుకొన్న గుంటూరు జిల్లా పోలీసులు
- 29 గ్రాముల బంగారం,40 గ్రాముల వెండి స్వాదీనం
- వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా క్రైమ్స్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు

# గెలుపోటములపై ఒకరిపై ఒకరు విమర్శలు

(మొదటిపేజీ తరువాయి)

ఘన విజయం సాధించింది అని మోడీతో సహా చాలామంది చెబుతున్నారు. కాని కాస్తంత వివరాల్లోకి పోతే ఈ రాష్ట్ర ప్రజలు టిడిపి, జనసేనలకు ఇచ్చిన మోతాదులో బిజెపికి విజయాన్ని ఇవ్వలేదు అన్నది కనిపిస్తుంది. ముఖ్యంగా పార్లమెంటు సీట్లు పరిశీలిస్తే, 17 స్థానాలకు పోటీ చేసిన టిడిపి 16 స్థానాల్లో గెలిచింది. రెండింటికి పోటీ చేసి జనసేన రెండింటిలోనూ గెలిచింది. కాని 6 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి ఇంత వెల్లువలో కూడా మూడింట్లోనే గెలిచింది. బిజెపి ఓడిపోయిన మూడింట్లోనూ వైసిపి గెలిచింది. అవి గాక తమ పునాది అయిన కడపలో మాత్రమే వైసిపి గెలిచింది. తిరుపతి పార్లమెంటు సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలనూ టిడిపి, జనసేనలు గెలుచుకున్నాయి. కాని ఆ పార్లమెంటు సీటును మాత్రం వైసిపి గెలుచుకుంది. తిరుపతి ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్నందున దానిని ఆధారం చేసుకుని తమ మత విద్వేష రాజకీయాలను నడపడానికి బిజెపి, దాని పరివారం ప్రయత్నిస్తూనే వున్నాయి. అక్కడ బిజెపిని తిరస్కరించి అసెంబ్లీ స్థానాల్లో టిడిపి, జనసేనలను గెలిపించిన ప్రజలు మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. అరుకు పార్లమెంటు పరిధిలో టిడిపి, జనసేన ఐదు అసెంబ్లీ స్థానాలను గెలిచాయి. అరుకు అసెంబ్లీ స్థానంలో బిజెపి ఏకంగా మూడో స్థానానికి పడిపోయింది. పార్లమెంటు స్థానంలోనూ ఓడిపోయింది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలను ప్రజలు తిరస్కరించా రన్నది స్పష్టంగా కనపడుతోంది. గిరిజన ప్రజల మనోగతం చంద్రబాబుకు బోధపడితే ఆ విధానాల నుండి విడగొట్టుకుని నిలబడాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రజలు తమ ముందు ఉన్నవి ప్రధానంగా రెండే ఆప్షన్లు అని అనుకున్నారు. జగన్ నిరంకుశ పాలనకు, విపరీతంగా మోపిన భారాలకు వ్యతిరేకం గా స్పందించారు గనుక రెండో ఆప్షన్‌గా తాము గుర్తించిన టిడిపి కూటమిని గెలిపించారు. అదే సమయంలో కేంద్రం లోని మోడీ పాలనను కూడా తమకు అవకాశం ఉన్న మేరకు తిరస్కరించారు.

ఇప్పుడు చంద్రబాబు తాను మరోసారి కింగ్ మేకర్‌గా ఉన్నానని సంతోష పడవచ్చు. కాని తనను ఇక్కడ కింగ్‌ని చేసిన ప్రజలు అసలైన కింగ్ మేకర్లు. వాళ్ళకి మోడీ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో కనిపిస్తూనే వుంది. అయినా, ఎన్డీయేలోనే కొనసాగుతాం అని టిడిపి, జనసేనలు ప్రకటించాయి. పొత్తు ధర్మం అని ఇప్పుడు సమర్ధించుకోవచ్చు. కాని మోడీ ప్రభుత్వం అనుసరించే విధానాలు దేశ లౌకిక స్వభావానికి విరుద్ధంగా ఉన్నప్పుడు టిడిపి, జనసేన భవిష్యత్తులోనైనా ప్రతిఘటిస్తాయా లేదా అన్నది ప్రజలు చూస్తారు. ఆ విషయాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గుర్తుంచుకోవాలి.

బేషరతుగా ప్రతీసారీ మోడీ చట్టాలకి అనుకూలంగా చేతులెత్తి, కేంద్రం ఆదేశాలకు తలొగ్గి ప్రజలమీద భారాలను మోపిన జగన్ మాదిరిగానే రానున్న రోజుల్లో చంద్రబాబు వ్యవహరిస్తారా? అన్నది ప్రజలు తప్పకుండా నిశితంగా పరిశీలిస్తారు. లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, రాష్ట్రాల హక్కులు, సామాజిక న్యాయం, స్వావలంబన వంటి విషయాలు ప్రజలకు అర్ధం కాని విషయాలని, వాళ్ళకు ఏవో కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేస్తే సరిపోతుందని ప్రజా చైతన్యాన్ని తేలికగా తీసుకుంటే ఏమౌతుందో చంద్రబాబుకు తెలియాలి. 2019లో ఒకసారి ప్రజలు తెలియజెప్పారు కూడా. ఒకే పాఠాన్ని మళ్ళీ మళ్ళీ చెప్పించుకోవడం చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన రాజకీయవేత్తకు తగదు.

మరో ముఖ్యమైన విషయం విభజన హామీలు. బిజెపి చేసిన ద్రోహాన్ని ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. మెజారిటీ ఇస్తే ఆ హామీలను సాధిస్తానని చెప్పి ఆ తర్వాత వాటి ఊసే ఎత్తని జగన్‌నూ క్షమించలేదు. ఇప్పుడు వాటి విషయంలో చంద్రబాబు, పవన్ ఏం చేయబోతున్నారో ప్రజలు నిశితంగా పరిశీలిస్తారు. ప్రత్యేక హోదా, పోలవరం నిర్వాసితుల పునరావాసం, తదితర విభజన చట్టపు హామీల అమలు కోసం చంద్రబాబు ఏం చేయబోతారనేది చూస్తారు. "నాకు మెజారిటీ ఇచ్చినా, కేంద్రంలో మోడీకి కూడా మెజారిటీ ఇచ్చారు గనుక ఒత్తిడి చేయలేకపోతున్నాను" అని గతంలో జగన్ అన్నారు. ఇప్పుడు అటువంటి వాదన చంద్రబాబు చేయలేరు. ఎందుకంటే మోడీకి ఉన్న బలాన్ని ప్రజలు దిగ్గోశారు. ఇప్పుడు మోడీ పట్ల మిత్ర ధర్మం పాటించడం అనే పేరుతో మోడీ ఏం చేసినా తలూపాల్సిన అగత్యం ఏమీ లేదు. అదే మిత్ర ధర్మాన్ని మోడీ కూడా పాటించి మిత్రుల డిమాండ్లను నెరవేర్చాలి. కాని బిజెపికి మిత్ర ధర్మం అనేది ఏనాడూ పడని మాట. ఒకప్పటి ఆ పార్టీ మిత్రులను ఎవరిని అడిగినా చెప్తారు. అంతెందుకు? 2014 లోనూ బిజెపి ఇక్కడ టిడిపి కి మిత్రుడే కదా? మరి ఎందుకు 2018లో విడగొట్టుకుని మోడీతో తలపడవలసి వచ్చింది? అందుచేత అనివార్యంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం బలంగా కేంద్రంతో తలపడాల్సి వుంటుంది. ఆ విధంగా తలపడతారా? లేక వన్ సైడ్ లవ్ మాదిరిగా ప్రతీసారీ మోడీకి అనుకూలంగా చేతులెత్తుతూ వుంటారా? ఇది చంద్రబాబు, పవన్ ల ముందున్న సవాలు.

మరో విషయం రాజధాని. మూడు రాజధానులంటూ జగన్ ముందుకు తెచ్చిన అర్ధంలేని ప్రతిపాదనను ప్రజలు ఎప్పుడూ ఆమోదించలేదు. రాయలసీమలోనూ, ఉత్తరాంధ్ర లోనూ ఆ ప్రతిపాదనకు ఆది నుంచీ సానుకూలత వ్యక్తం కానేలేదు. ఆ విషయమై తీర్పు ఇచ్చేటప్పుడు ప్రజలు జగన్ ది తప్పు అని తేల్చేశారు. మరి అమరావతి అనే రంగుల కలను ప్రజలకు, ముఖ్యంగా ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు చూపించిన చంద్రబాబు ఇప్పుడు ఆ కలను ఎంతమేరకు సాకారం చేస్తారో చూడాలి. దానినీ పోలవరం మాదిరిగానే దశాబ్దాల తరబడి సాగదీసి ఎటూ కాకుండా చేస్తారా లేక వేగంగా అడుగులు పడతాయా అన్నది ప్రజలు చూస్తారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అని సాధించుకున్న ప్రతిష్టాత్మక కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం చేత ఉపసంహరింపచేయాలి. మూడేళ్లకు పైగా అక్కడి కార్మిక వర్గం, రాష్ట్ర ప్రజలూ ప్రతిఘటించడం వల్ల ఆగినా ఆ కుట్రకు ఇప్పటికైనా ముగింపు పలకాలి. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత చంద్రబాబు ఐ.టి రంగంలో ఏవో మార్పులు చేయగలరు అని అనుకుంటున్నారు. హైదరాబాద్ లో ఐ.టి ని తానే అభివృద్ధి చేశానని చంద్రబాబు పదే పదే చెప్తూ వస్తున్నారు. అదే వాస్తవం అయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోనూ అభివృద్ధి చేస్తారు కదా అని సాఫ్ట్‌వేర్ నిరుద్యోగులంతా ఆశపడుతున్నారు. ఐదేళ్ళ తర్వాతనైనా వాళ్ళకి సమాధానం చెప్పవలసి వుంటుందని చంద్రబాబు మరిచిపోకూడదు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగంలోని ఉపాధి అవకాశాలను సవాలు చేస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ తరహాలోనో, బెంగళూరు తరహాలోనో మరో ఐ.టి కేంద్రం అభివృద్ధి కావడం అనేది ప్రశ్నార్థకం. మరి చంద్రబాబు, లోకేశ్ ఏమైనా వినూత్న పద్ధతులను ఆవిష్కరిస్తారేమో చూడాలి. గెలుపు నేర్పుతున్న పాఠాలను సక్రమంగా స్వీకరించి ముందడుగులు వేస్తే తీర్పిచ్చిన ప్రజలకు న్యాయం జరుగుతుంది.

## మంచం పట్టిన పల్లె

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు జిల్లాలో పల్లె, పట్టణం,, అనే తేడా లేకుండా అనేక గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో బాధ పడుతున్నారు. గుంటూరు, మేడికొండూరు,, ఫిరంగిపురం, గుంటూరు నగరం తో పాటు అనేక మండల ప్రాంతాల్లో ఉన్న పలు గ్రామాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచి అంతర్గత రహదారులు బురద మయంగా మారాయి. దీంతో ఈ ప్రాంతాల్లో రాత్రి వేళ దోమలు చెలరేగిపోతూ వ్యాధులకు కారణమవుతోంది స్థానికులువాపోతున్నారు. పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు దాడి చేస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యాధికారులు,పట్టించకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు వల్ల జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు రోగాలబారినపడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఓపీ సంఖ్య పెరుగుతోంది. గుంటూరు, తెనాలి ప్రభుత్వ ,, ప్రైవేటు వైద్యశాలలకు సీజనల్ వ్యాధుల చికిత్స కోసం వస్తున్న వారే ఎక్కువ. జిల్లాలోని వివిధ పట్టణాల్లోని పీహెచ్‌సీలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఓపీ సంఖ్య పెరుగుతోంది. ఇదే పరిస్థితులు కొనసాగితే టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదయ్యే అవకాశం ఉందని కొంతమంది వైద్యులుసూచిస్తున్నారు.. ప్రతిరెండుసంవత్సరాలకు ఒకసారి డెంగీ వైరస్‌లో మార్పులు జరుగుతాయని, ఈసారి డెంగీ కేసులు వస్తే మాత్రం కొంత ఆందోళన కలిగించే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. కాబట్టి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనివారుసూచిస్తున్నారు.

**ఓపీ పెరుగుతోంది..** సీజనల్ వ్యాధులతో జిల్లా ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఒక అంచనా ప్రకారం 10 రోజుల కిందటి వరకు రోజూ 500 నుంచి 750 మంది ఆసుపత్రులకు వచ్చేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 1,200 వరకు పెరిగిందని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. వీరితో ఎక్కువ మంది తీవ్రమైన జ్వరం, డయేరియాతో బాధ పడుతున్న వారే. వీరిలో కొందరు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. మిగతా వారు మందులు తీసుకుని ఇళ్లకు వెళ్లిపోతున్నారు. కొంత మంది వైద్యశాలలు గ్రామాలకు దూరం అని భావించి వారు తమ గ్రామ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెళుతున్నారు. దీంతో ఆ ఆస్పత్రులకు కూడా రోగుల తాకిడి ఎక్కువగానే ఉంటోంది. ఇదే సమయంలో తమకు వచ్చింది సాధారణ జ్వరమా? లేక డెంగీ జ్వరమా అని ప్రజలు ఆందోళనచెందుతున్నారు. ఏదైనా గ్రామాల్లో పెద్ద ఎత్తున రోగాల బారిన పడితే అక్కడ నామమాత్రంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం పరిపాటిగా మారింది. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి.వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ స్థితి మీద ప్రజలు అవగాహన కల్పించాల్సి ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలి. జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇవేవీ జరగడం లేదు. కేవలం సమీక్షలతోసరిపెడుతున్నారు. పీహెచ్‌సీలకు వెళ్లిరావడం మినహా గ్రామాల్లో పరిస్థితిని అంచనా వేయలేకపోతున్నారు. చాలా గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో పైపులు పగిలిపోయి తాగునీరు కలుషితమై డయేరియా ప్రబలుతోంది. ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయడంలేదు.ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులుపట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు నమోదైనప్పుడు మాత్రం హడావుడి చేసి... తమ తప్పు లేదని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు అధికారులు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నారు కూడా. దీనికి తోడు చాలా పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చు.

**గ్రామాల్లో ఇదీ పరిస్థితి..** గ్రామాల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్యం వర్షాలకు మరింత దిగజారింది. దీనితో పాటు అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజీలు లేవు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి వీధులు దుర్వాసన వెదజల్లుతున్నాయి. గుంతలమయమైన రోడ్లలో మురుగునీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. మరోపక్క ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం నిండిపోయింది. వీటన్నిటి వల్ల దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలను తరిమికొట్టవచ్చు.

# బయట వ్యక్తులకు కౌన్సిల్ లోపలికి అనుమతి లేదు : కమిషనర్ షమ్మీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగేటప్పుడు కేవలం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాత్రికేయులకు మాత్రమే లోపలికి ప్రవేశ అనుమతి ఉంటుందని బయట వ్యక్తులకు అనుమతి ఉండదని మున్సిపల్ కమిషనర్ షమ్మీ తెలిపారు నేడు జరిగిన కౌన్సిల్ సమావేశానికి చైర్ పర్సన్ లక్ష్మీ తులసి భర్త సాంబశివరావు లోపలికి రాలేదని వెల్లడించారు. చైర్ పర్సన్ కార్యాలయంలో ఉన్నప్పుడు మాత్రమే వారి భర్త రావాలని ఆమె లేకుండా విడిగా ఆయన రావడానికి వీలు లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయంలోకి వచ్చిన ఎడల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ వారి ఆదేశాల మేరకు అధికారులు అందరూ పనిచేస్తారని చెప్పారు.

## సీఎం చంద్రబాబు కలిసిన కొమ్మలపాటి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కలిసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్. పల్నాడు జిల్లా లో పలు అంశాలపై ముఖ్యమంత్రి తో చర్చించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్.

## ప్రశాంత పల్నాడుకు పిన్నెల్లి అరెస్టు తొలి అడుగు మాత్రమే : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రశాంత పల్నాడు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌లో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు తొలి అడుగు మాత్రమే శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు.మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు అనంతరం పరిణామాలపై జీవి శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదెబ్బతో పల్నాడును సొంత జాగీరుగా, మాఫియా అడ్డాగా చేసుకున్న రౌడీమూక ఆటకట్టిందన్నారు. పచ్చనిపల్లెల్లో ఫ్యాక్షన్ నెగళ్లు ఎగదోసిన పిన్నెల్లి,మిగిలిన పరివారం సహా ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు.అరాచక వైకాపా సర్కారు పోవడంతో శాంతిభద్రతలకు తిరిగి మంచిరోజులు వచ్చాయని,పోలీసులు తమ పని తాము చేసుకోవచ్చని పిన్నెల్లి అరెస్టుతో స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లైందన్నారు.అయిదేళ్లుగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని పిన్నెల్లి ఎన్నో నేరాలు,ఘోరాలకు పాల్పడ్డారని వాటన్నింటికీ శిక్షలు పడితే జీవిత కాలం అతడు జైలు నుంచి బయటకు వచ్చే అవకాశమే లేదన్నారు.ఇవే నేరాల్లో సాధ్యమైనంత త్వరలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డిని కూడా కటకటాల పంపడం ఖాయమన్నారు.మైనింగ్ అక్రమాలు, సహజవనరుల లూటీతో పాటు మాచర్ల నియోజక వర్గం మొత్తం వ్యాపారులు, సామాన్యులను బెదిరించి పిన్నెల్లి చేసిన ఘోరాలపైనా సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఒక్కమాచర్ల నియోజకవర్గంలోనే పిన్నెల్లి గడిచిన ఐదు ఏళ్లలో రెండు వేల కోట్ల రూపాయలకు పైగా దోపిడీ చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయన్నారు.అతడి వల్ల నష్టపోయిన స్థానిక బాధితులు ఇప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి తమ బాధలు చెప్పుకోవచ్చు న్నారన్నారు. వీటన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై పిన్నెల్లి సోదరులు సాగించిన మారణకాండపై ఇకనైనా కఠినచర్యలు తీసుకోవాలని,తగిన సెక్షన్ల కింద కేసులు పెట్టాలని జీవి పోలీసులకు విజ్ఞప్తి చేశారు.పల్నాడు జిల్లా తెలుగుయువత జిల్లా కార్యదర్శి శివపై దాడికి సంబంధించి కేసు పెట్టినట్టే గతంలో పిన్నెల్లి చేసిన దారుణాలన్నింటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నడిరోడ్డుపై గొంతుకోసి చంపిన తెలుగుదేశం కార్యకర్త తోటచంద్రయ్యకు ఇకనైనా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తద్వారా నేరం చేసినవాడు ఎంత పెద్దవాడైనా, ఎప్పటికైనా చట్టం చేతికి చిక్కడం ఖాయమని,చట్టబద్ధ పాలన తిరిగి నెలకొందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలన్నారు.

# ఎమ్మెల్యే సందర్శనతో పారిశుధ్యం మెరుగు





**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ డిపో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం ఆర్టిసి డిపోను సందర్శించారు. మరుగుదొడ్లు, మూత్ర విసర్జనల వద్ద డ్రైనేజీలో మురుగునీటి పారుదల లేక నిలిచిపోయి తీవ్ర దుర్గంధ వెదజల్లుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన గుర్తించారు. వెంటనే పారిశుద్ధ్య మెరుగు చర్యలకై మున్సిపల్ అధికారులను ఆదేశించారు. 24 గంటల లోపే పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీలో పూడికలు తీయించి, మరుగుదొడ్లు, మూత్ర విసర్జన ప్రాంతాలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి దుర్గంధం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే జీవీ రాకతో ఆర్టీసీలో పారిశుద్ధ్య మెరుగు జరిగిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# స్వర్ణ నాగరాజుకు అమెరికా హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

**నరసరావుపేట మేజర్ న్యూస్**





సేవా కార్యక్రమాలు చేస్తూనే సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు మా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించి బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో పేదలకు యాచకులకు రాత్రి వేళ ఆహారం అందించి ఆకలి తీరుస్తున్న స్వర్ణ నాగరాజు సేవలను గుర్తించిన అమెరికాకు చెందిన హెలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ (హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. గురువారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లో యూనివర్సిటీ కి చెందిన శాఖ భవనంలో స్వర్ణ నాగరాజు ను యూనివర్సిటీ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ సత్కరించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. నేటి యువకులు స్వర్ణ నాగరాజును స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో భాగంగా రాత్రి సమయంలో బయట తిరిగే క్రమంలో యాచకులు, ఏ ఆధారం లేని వృద్ధులు పడుతున్న అవస్థలు చూసి ఆవేదనకు గురయ్యానని రాత్రి సమయంలో ఆహారం దొరకక నీటితో కడుపు నింపుకుంటున్న యాచకుల దయనీయ పరిస్థితి కలిచి వేసిందన్నారు. కొద్ది పాటి ఆదాయం మొత్తాన్ని యాచకుల ఆకలి తీర్చేందుకు వెచ్చిస్తున్నానని గమనించిన మిత్రులు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో వైరల్ చేశారని గుర్తించిన హెచ్.ఎస్.సి యూనివర్సిటీ తనకు డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. డాక్టరేట్ దక్కడం సేవా కార్యక్రమాల పట్ల బాధ్యతను మరింత పెంచిందన్నారు. గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీకి, సెలక్షన్ కమిటీకి, అవార్డు అందించిన పెద్దలకు నేను చేస్తున్న సేవ కార్యక్రమలకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి





**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** యువకులు క్రీడా స్ఫూర్తితో తమలో దాగివున్న ప్రతిభను నైపుణ్యాన్ని వెలికి తీసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని బంగ్లా క్రికెట్ మైదానంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని క్రికెట్ బ్యాట్ చేతబట్టి ఆటలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 1,3318 రెండో బహుమతి 93,318 మూడో బహుమతి 63,318 నాలుగో బహుమతిగా 33,318 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పదివేల రూపాయలు బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాష అక్కిరెడ్డి నాగూర్ భాష ఓర్సు క్రాంతి రామ టాకీస్ జానీ ఖాజా కుమార్ మదీన్ లాలా వినోద్ శ్రీ వాత్సవ్ కరీం సమీర్ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దశ దిశ మార్చేది విద్యే..





పెదకూరపాడు మేజర్ న్యూస్ : అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ నందు జరిగిన ప్రభుత్వ పాఠశాల యందు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసి వారిని ఉద్దేశించి మాట్లాడిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. చదువుతోపాటు బాల బాలికల్లో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాల పెంపుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. పది

- **పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం**
- **విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తాం**
- **విద్యతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.**
- **స్కూల్ విద్యార్థులకు కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

పూర్తి చేసుకొని కళాశాల విద్యకు వెళ్లే విద్యార్థులు సుశిక్షితులుగా పూర్తిస్థాయి పరిజ్ఞానంతో బయటకు వెళ్లేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం సమకూర్చిన స్టూడెంట్స్ కిట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలన్నారు. అమరావతి మండలంలో మొత్తం 4000 మంది విద్యార్థులకు తొమ్మిది రకాల విద్యా సామాగ్రి తో కూడిన కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ ని దుశాలవా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యాధికారులు మరియు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎస్వి చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బొల్లపల్లిలో ఎస్వీఆర్ చారిటీ మొబైల్ క్యాంటీన్ ద్వారా మొదలుపెట్టిన అన్నదాన కార్యక్రమం ఎంతో మంది ప్రజల మనలను పొందుతుంది. గత 137 రోజులుగా నిర్విరామంగా ఈ చారిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంది. బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు స్థాపించి ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లి గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాటిలో భాగంగా మండల కార్యలయం వద్ద ప్రారంభించినా నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ 137 వ రోజుకి చేరింది. ఈసందర్భంగా చారిటీ వ్యవస్థాపకులు పోక వెంకట్రావు మాట్లాడుతూ కుల,మత,ప్రాంత,పార్టీలకు అతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు,శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు అన్నాడు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతూనే ఉంటుందన్నారు. ఇది కాక అదనంగా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చి విద్యాదానం,రక్తదానం కార్యక్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య నియంత్రణకు చర్యలు

**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో పరిశుద్ధ మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఏవి రంగనాయకులు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ వైద్య అధికారులతో డెంగ్యూని నివారిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యాధికారులు ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. వచ్చేది వర్షాకాలం కావున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో నిల్వ ఉండే నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డ్రైనేజీని శుభ్రపరిచి దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి నాగేంద్రబాబు, సిడిపిఓ అరుణ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



# గ్యాస్ ఏజెన్సీల బలవంతపు వసూళ్లు ఆపాలి





**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భారత్ గ్యాస్ కంపెనీ తమ చేతివాటాన్ని చూపించి 300 రూపాయలు ఇచ్చి గ్యాస్ పైప్ కొంటేనే కేవైసీ చేస్తామని ప్రజలను పీడిస్తున్నారని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఉలవపూడి రాము ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు వినుకొండ భారత్ గ్యాస్ కంపెనీ వద్ద గుంపుగా జనాలు ఎండలో కూర్చొని ఉండగా అటువైపుగా వస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము వారి వద్దకు వెళ్లి విషయం ఏంటని అడిగారు. దానికి వారు అయ్యా మేము గత రెండు రోజులుగా ఈ గ్యాస్ కంపెనీ చుట్టూ తిరుగుతూ ఉన్నాము అయినా మమ్మల్ని పట్టించుకోవటం లేదు తలుపులు వేసుకొని వాళ్ళ లోపల కూర్చుని ఉన్నారు. నడి ఎండలో మేము అంధరము పాడికాపులు కాస్తున్నామని, కనీసం మంచినీళ్లు సప్లైకూడా లేదు అని రాముకి మొరపెట్టు కున్నారు. అంతేకాకుండా

- **గ్యాస్ పైపు కొంటేనే ఈ కేవైసీ చేస్తాం అంటున్న వినుకొండ భారత్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం**
- **ఆందోళన దారి పడుతున్న కస్టమర్లు**
- **జీవో కాపీ చూపించండి అంటున్న ప్రజా సంఘాల నాయకులు**

300 రూపాయలు ఇచ్చి మీరు పైపు కొనుక్కుంటే మీకు ఈ కేవైసీ చేస్తాం లేకపోతే లేదు అని డిమాండ్ చేస్తున్నారని తెలియజేశారు. గతంలో రెండు నెలల క్రితమే మా ఊరికి మా ఇల్లు దగ్గరికి వచ్చి పైపు కొనుక్కోవాల్సిందేనని కొత్త పైపుని మా అందరికీ ఇచ్చారు మా దగ్గర 250 రూపాయలు డబ్బులు తీసుకున్నారని వారు మోరపెట్టుకున్నారు. రెండు నెలలు కాకముందే మళ్ళీ గ్యాస్ పైపు తీసుకోండి అని చెప్తున్నారు. మేము మొన్ననే తీసుకున్నాం అన్న మా మాట ఎవరు వినటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అది విన్న రాము వెంటనే వినుకొండ మండల తాహాసిల్దార్ గారి దృష్టికి ఫోన్లో తీసుకెళ్లడం జరిగింది. అక్కడనుండి కస్టమర్లు తో కలిసి తా హాసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి ఆయనకి విషయాన్నంతా వివరించడం జరిగింది. ఆయన సంబంధిత భారత గ్యాస్ కంపెనీ వారితో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించ వలసిందిగా ఆయన చెప్పడం జరిగింది. రాము మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీగా మేము ఒకటే గ్యాస్ కంపెనీ యజమానులకు చెప్పడం జరుగుతుంది ప్రజలకు ఇష్టమై తీసుకుంటే గ్యాస్ పైపు ని ఇవ్వండి తప్ప బలవంతంగా వారి అంటకట్టాలని చూడొద్దని అన్నారు. కస్టమర్ల వద్ద నుండి వసూలు చేస్తున్నారని తెలిసిందని వీటన్నిటి పైన రేపు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఎవరైతే చట్టాన్ని అతిక్రమించి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారో వారి గ్యాస్ కంపెనీ లైసెన్సులు రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు సిపిఐ నాయకులు కాపురం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ ని కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్



**గురజాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన ఆర్‌జేడీ లింగేశ్వర్ రెడ్డి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పెదకూరపాడును ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉపాధ్యాయుల పైఉందని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేసినప్పుడు మాత్రమే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన అభిలసించాడు. పాఠశాల విద్యార్థి, విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టం సమీక్షలో పాల్గొన్న ఆర్డీఓ మురళీకృష్ణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్డీవో కార్యాలయంలో సబ్ డిస్టిక్ లెవెల్ మల్టి మెంబెర్స్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఆర్డీవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి సి పి ఎన్ డి టి సత్తనపల్లి డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఉన్న అన్ని హాస్పిటల్లో పిసిపిఎన్డిటి చట్ట నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. స్కానింగ్ రూముల్లో పాటించవలసిన అన్ని నియమాలు పాటించాలన్నారు. నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని పలు ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీల్లో డాక్టర్ శాస్త్రి గమనించిన విషయాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ తో పాటు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి పలువురు వైద్యులు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో తీర్పు - ఏడాది జైలు శిక్ష

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొత్తపల్లి రమేష్ బాబు దగ్గర వట్టిచెరుకూరు మండలం పుల్లడికుంట గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ వలీ గతంలో 10 లక్షలు అప్పు తీసుకుని 10 లక్షల రూపాయల చెక్కును రమేష్ కు ఇవ్వడం జరిగింది. ఆ చెక్కును యూనియన్ బ్యాంకులో వేయగా బౌన్స్ అవడం వలన పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రమేష్ మస్తాన్ పై కేసు వేశాడు. ఈ క్రమంలో శుక్రవారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి మురళి గంగాధర్ రావు ముద్దాయికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.

## బాల బాలికలు బడిలో ఉండాలి : హెచ్ ఎం రామకృష్ణారెడ్డి



**ఈపూరు మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ప్రధానోపాధ్యాయులు ఎన్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఈపూరు హై స్కూల్ నుండి గ్రామంలోని ప్రధాన వీధుల్లో నేను బడికి పోతా కార్యక్రమం పై పిల్లలకి అవగాహన కల్పిస్తూ శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడు తూ పిల్లలు వెళ్లాల్సింది పనికి కాదని బడికి అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికమైన భోజనం, పుస్తకాలు, బట్టలతో కలిపి అన్ని ఉచితంగానే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు. పెద్దకూరపాడు మండలంలోని రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో కారంపూడి భాగ్యలక్ష్మి,రాజశేఖర్ దంపతుల కుమార్తె అలెక్స గ్రేస్ పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆర్భాటాలకు తావివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి జన్మదినాన్ని నిర్వహించుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. జోష్ పినమ్మ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన అలెక్సా గ్రేస్ తండ్రి పిడుగురాళ్ల శాఖా గ్రంధాలయ ఇంచార్జ్ లైబ్రేరియన్ రాజశేఖర్,నాయనమ్మ ఎస్ డబ్ల్యు కాలేజ్ హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్ రాణిమ్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలమనేని సాంబశివరావు,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబులు పాల్గొన్నారు.

## కౌలుదారుని హక్కుపత్రాలపై

# రైతులకు అవగాహన

**మాచవరం మేజర్ న్యూస్ :** మండలంలోని మోర్జంపాడు గ్రామంలో కౌలు దారుని హక్కు పత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మోర్జంపాడు అగ్రికల్చర్ అసిస్టెంట్ జి. మణిదీప్తి మాట్లాడుతూ ఈ సంవత్సరం పొలం కౌలుకు చేసే ప్రతి ఒక్క రైతు రెవెన్యూ శాఖ వారి జారీ చేసే పంట సాగు హక్కు కార్డు పొందాలని సూచించారు. కౌలు రైతుకార్డు వలన పండించిన పంటకు పంటకు మద్దతు ధరకు అమ్ముకునే వీలు ఉంటుంది .బ్యాంకు ద్వారా పంట రుణాలు పొందే సదుపాయం ఉంటుంది పంట బీమా పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ అందుతుందని సూచించారు. వీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ పొలం పాస్ బుక్ జిరాక్స్ పొలం ఓనర్ ఆధార్ జిరాక్స్ మరియు కాలు రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కౌలు రైతు యొక్క పాస్ ఫోటో తీసుకొని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాని లేదా విలేజ్ రెవెన్యూ అధికారిని గాని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు ,రైతులు పాల్గొనడం జరిగింది.



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని పి. వి నరసింహారావు 103 వ జయంతి సందర్భంగా నేడు పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయం లో నర్సరావుపేట బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ముత్తనపల్లి శివకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధాని గా పి వి నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. నర్సరావుపేట బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి కె.వి.పురుషోత్తమరావు మాట్లాడుతూ, భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడటానికి పీ వీ నరసింహారావు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం కోశాధికారి విష్ణుభొట్ల మధు, శారదా స్మార్త పురోహిత సంఘం అధ్యక్షులు కోట సుబ్రహ్మణ్యం, కోట సాంబశివరావు, బొగ్గరం కుమార్, కాశీనాథుని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఘనంగా పూరేటి సంస్మరణ సభ

**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాద సంఘం ప్రెసిడెంట్ కెఎస్ఎంవి నాయుడు అధ్యక్షతన పురేటి శ్రీనివాసరావు సంస్మరణ సభ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. తొలత న్యాయవాదులందరూ శ్రీనివాసరావు అకాల మరణానికి సంతాపం తెలియజేశారు. అనంతరం సీనియర్ న్యాయవాది నల్లమోతు రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాసరావు మరణం తిరని లోటు అని అది ఎవరు భర్తీ చేయలేరని తెలియజేస్తూ వారి మృతికి సంతాపం తెలియజేశారు. పి జె లూకా మాట్లాడుతూ అందర్నీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి ని కోల్పోవడం చాలా బాధాకరమని, నవ్వుతూ అందరిని కలుపుకుపోయే వ్యక్తి అని ఆయన లేని లోటు తీరనిది అని అన్నారు. ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ అందర్నీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి అకాల మరణానికి చింతిస్తూ సంతాపం తెలియజేశారు. పలువురు సీనియర్,జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ పురేటి శ్రీనివాసరావు పెదప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వాళ్ళ యొక్క సాధక బాధకాలు తెలుసుకుంటూ వాళ్లకి న్యాయం జరిగేటట్లు చూస్తారని తెలియజేశారు. వారి యొక్క కుటుంబ సభ్యులకి



వినుకొండ న్యాయవాద సంఘం తరపున ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కుటుంబానికి న్యాయవద సంఘం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్,ట్రెజరర్ చీమకుర్తి బ్రహ్మం, పొట్లూరి సైదారావు, తెలగంశెట్టి హనుమంతరావు, ఎలవర్తి శ్రీనివాసరావు, ముట్లూరు ఎలిషా బాబు,ఎస్ కె సిద్దయ్య, భీమవరపు శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు,మారెళ్ళ సీతారామాంజనేయులు, వడ్లమాని అమర్ బాబు, కాళంగి చెన్నయ్య తదితర న్యాయవాదులు పాల్గొని ఈ సంతాప కార్యక్రమం నిర్వహించారు.

# అత్యాచారం కేసులో 24 గంటల్లోనే ముద్దాయిల పట్టివేత

**పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, కారెంపూడి మండలం, ఒప్పిచెర్ల గ్రామంలో ఒంటరి మహిళ పై అత్యాచారం, హత్య మరియు దొంగతనం కేసు ను చేధించిన పల్నాడు జిల్లా పోలీసులు. గుంటూరు రేంజ్ ఐ.జీ సర్వశ్రేష్ట త్రిపాటి ఐపిఎస్ మరియు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో సంక్లిష్ట కేసును చేధించిన పల్నాడు జిల్లా పోలీసులు మృతురాలు తను నివాసం ఉండే ఇంట్లోనే చిన్న కిరాన షాపు పెట్టుకొని అప్పుడప్పుడు అక్రమంగా మద్యం విక్రయిస్తూ భర్తతో ఉన్న గొడవల నేపథ్యంలో ఒంటరిగా జీవిస్తూ ఉన్నది. అక్రమంగా మద్యం అమ్మిన కారణంగా గతంలో ఆమెపై కారెంపూడి పోలీసు వారు కేసు కూడా నమోదు చేయటం అయినది. మృతురాలికి ఉన్న మరొక ఇంటిని మొదటి ముద్దాయి అయిన బాబు నాయక్ కి అద్దెకు ఇవ్వటం జరిగింది. ఈ క్రమంలో ఆమె వద్ద అప్పుడప్పుడు మందు తాగడానికి వెళ్తూ ఉంటాడు 26.06.2024వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో బాబు నాయక్ మరియు అతనికి బంధువు అయినటువంటి బాలు నాయక్ లు ఇద్దరు మృతిరాలి వద్దకు మందు తాగడానికి వెళ్ళిన సమయంలో ఆమె డబ్బులు లేనిది మందు ఇవ్వనని అనడంతో మృతిరాలికి మరియు ముద్దాయిలకు గొడవ జరిగినది. జరిగిన గొడవని మనసులో పెట్టుకున్న ముద్దాయిలు ఆమెను తలపై పప్పుగుత్తి తో కొట్టి, వెనుక గదిలోకి తీసుకుని వెళ్లి, అపస్మారక స్థితిలో ఉన్న ఆమెపై అవకాసం చూసుకొని ఇరువురూ అత్యాచారం చేసి ఆమె





చెవులకు ఉన్న కమ్మలను బలవంతంగా తీసుకొని, షాపులో ఉన్న కొంత డబ్బుని దొంగతనం చేసుకొని వెళ్లినట్లుగా పోలీసులు వివరించారు

ఈ కేసులో ముద్దాయిలను గుర్తించుట మరియు పట్టుకొనుటకు పల్నాడు ఎస్పీ పర్యవేక్షణలో 5 టీములను ఏర్పాటు చేసి, క్లూస్ టీం ను. డాగ్ స్క్వాడ్ నిదిన్ రంగంలోకి దించటం జరిగింది, తరువాత సీసీటీవీ అనాలసిస్, కాల్ డాటా ఎనాలసిస్ మరియు లోకల్ గా మృతురాలి వద్దకు వచ్చి మందు తాగే వాళ్ళ డీటెయిల్స్ మరియు లోకల్ ఏరియా నందుగల చెడు ప్రవర్తన కలిగిన వారిని మరియు ఆమెని చివరిగా ఎవరు కలిశారు అనే కోణంలో దర్యాప్తు చేసి ముద్దాయిలను గుర్తించి వారిరువురిని పట్టుకోవడం జరిగింది. ఇరువురూ నేరం చేసినట్లు అంగీకరించినారు. ఈ కేసును ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీ లక్ష్మీపతి మరియు గురజాల డీఎస్పీ సిహెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమర్ధవంత మైన మరియు నేరాల కనుకోనుటలో నైపుణ్యం వున్న అధికారులు మరియు సిబ్బందితో ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటుచేసి, నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ నేర పద్ధతులు మరియు గతంలో జిల్లాలో జరిగిన నేరస్తుల నేర విధానం గురించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపించి, చుట్టుపక్కల చెడునడత కలిగిన వారి మీద ప్రత్యేక దృష్టి సారించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను చాకచక్యంగా కారంపూడి ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ మరియు వారి సిబ్బందితో తేది: 28.న కారంపూడి వినుకొండ రోడ్డులోని ఎన్ఎస్పి కాలువ వద్ద అరెస్ట్ చేసామని తెలిపారు. పట్టుకోనుటలో ప్రతిభ కనపరిచి, అత్యంత నైపుణ్యత ప్రదర్శించి నేరం జరిగిన 24 గంటలలోనే ముద్దాయిలను పట్టుకొన్న అధికారులు మరియు సిబ్బందిని పల్నాడు ఎస్పీ శ్రీమతి మలికా గర్గ్ ఐపీఎస్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

## సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలంలోని పెదరెడ్డిపాలెం గ్రామం నందు గ్రామ సర్పంచి శ్రీ ఇండ్లమూరి రామారావు గారి అధ్యక్షతన వ్యవసాయ శాఖ వారు కౌలు రైతులకు మరియు భూ యజమానులకు పంట సాగు హక్కు పత్రంపై సి సి ఆర్ సి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమము నందు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు కౌలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామములోని కౌలు రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పంట సాగు హక్కు పత్రమునకు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరినారు. తదుపరి గ్రామ రెవెన్యూ అధికారి గారు క్షేత్రస్థాయిలో ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రము ఇస్తామని తెలియపరిచినారు. మరియు పంట సాగు హక్కు పత్రం యొక్క ఉపయోగాలను కౌలు రైతులకు వివరించినారు. 50% సబ్సిడీ పైన పచ్చిరొట్ట విత్తనాలను గ్రామ సర్పంచి వారి చేతుల మీదగా రైతులకు అందజేసినారు. పంట సాగు హక్కు పత్రములను సర్పంచ్ చేతుల మీదగా కౌలు రైతులకు అందించినారు. ఈ కార్యక్రమము నందు గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి డి. శివ నాగిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. పవన్ కుమార్, గ్రామ రైతులు మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల పరిధిలోని రచ్చమలపాడు గ్రామానికి చెందిన సూదుల చిన్న మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మాచర్లలో నీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే చినమల్లయ్య ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని ఇంకా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఐఎం అధినేత నివాసంపై దాడిని ఖండించిన మౌలాలి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకులకు వత్తాసు పలుకుతూ, గాడ్సేను స్మరించే వారు, పొగిడే వాళ్లు దేశాన్ని పాలించవచ్చు కానీ, మన దేశానికి కు ఫ్రెండ్లీ దేశమైన పాలస్తీనాకు మద్దతుగా జై పాలస్తీన్ అన్నందుకు ఆకాశం ఊడిబడ్డట్లు రాద్ధాంతం చేసి తమ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై అర్ధరాత్రి దుండగులు దాడి చేయడం సిగ్గుమాలిన చర్యఅని, ఎంఐఎం పార్టీ పలానాడు జిల్లా నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి అభివర్ణించారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై దుండగులు దాడి జరపడాన్ని శుక్రవారం పత్రిక ప్రకటనలో ఆయన



ఖండించారు. గాడ్సే వారసులను దేశం నుంచి బహిష్కరించే దమ్ము ఉందా, కనీసం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. దేశం నుంచి ఇజ్రాయెల్ తో జరుగుతున్న యుద్ధంలో పాలస్తీనలో అమాయక ప్రజలు చనిపోతున్న నేపథ్యంలో యావత్తూ ప్రపంచ వ్యాప్తంగావివిధ దేశాధినేతలు నేతలు, ప్రజాస్వామికవాదులు పాలస్తినాకు మద్దతు పలక లేదా అనీ ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా విశ్వవ్యాప్తంగా ప్రజలు పాలస్తీనాకు మద్దతు పలికిన అంశాలు చూడలేదా, వినలేదా అని ప్రశ్నించారు. ఇదే కోణంలో తమ అధినేత సైతం జైపాలస్తీన్ అని ఉంటారని, ఇందులో తప్పు ఏముందన్నారు. దేశంలో ఎన్నో సమస్యలను పక్కనపెట్టి, ఈ అంశాన్ని భూతద్దంలో పెట్టి బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ లు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ దుమారాన్ని సృష్టించడం సిగ్గుచేటు అన్నారు. తమ అధినేత ఓవైసీ రాజీనామాను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని దళిత ముస్లింలపై బడుగు బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని తమ అధినేత ఓవైసీ దేశంలోని పీడిత ప్రజల పక్షాన పార్లమెంట్ వేదికగా గొంతెత్తి ప్రశ్నించినందుకు, ప్రధాని మోడీ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు గతంలో ఆయన నివాసంపై దాడులు చేశారని, ఉత్తరప్రదేశ్ లో ఒవైసీ ప్రయాణిస్తున్న వాహనంపై కాల్పులు జరిపారని, ఇలాంటి పిరికిపందలు చేసే, తాటాకు చప్పుళ్లకు ఒవైసీ గొంతును నొక్కలేరన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎన్నికల కమిషనర్ కార్యాలయం సమీపంలో, విపక్ష పార్టీకి చెందిన ఎంపీ నివాసం పై వరుస దాడులు చేస్తున్నప్పటికీ, పోలీసు యంత్రాంగం దాడులను అరికట్టడంలో, నిఘా వర్గాలు పసిగట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ నివాసం వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## టీడీపీ తోనే బీసీల అభివృద్ధి సంక్షేమం

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్. అనంతరం పల్లా శ్రీనివాసరావు గంగాధర్ తో మాట్లాడుతూ బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా పేద ప్రజల



కు సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆయన అన్నారు. వివిధ సామాజిక వర్గాలకు డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి అన్ని విషయాలును పరిష్కరించే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.

## దేవస్థానం భూముల కవులు బహిరంగ వేలం



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఈపూరులోని వీరేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన దేవస్థానం భూముల కవులు బహిరంగ వేలంపాట లో మూడు లక్షల ఐదు వందల రూపాయలు వేలంపాట ద్వారా వచ్చిందని ఇనిమెళ్ళ గ్రూపు దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ అన్నారు.వీరేశ్వర స్వామి వారికి చెందిన 13 ఎకరముల 29 సెంట్లు లో 12 ఎకరంల 75 సెంట్లు భూములను 9 మంది రైతులు 3 లక్షల 500 రూపాయలకు పాట పాడారని, మిగిలిన 54 సెంట్ల భూమి కి వేలం పాటని అని వార్య కారణముల వలన నిలిపివేశామని ఆయన అన్నారు.గతంలో కంటే ఎన్నడూ లేని విధంగా భూముల వేలం పాటకు అధిక ఆదాయం వచ్చిందన్నారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసి మరిన్ని పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగేటట్లు చూస్తామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా "పల్లా శ్రీనివాస్" బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు , నన్నపనేని రాజకుమారి లు. వారు మాట్లాడుతూ బీసీల పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అని అందుకు నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బీసీ నాయకులు ఆ నాయకుడు చంద్రబాబు నాయుడు నియమించడమేనని తెలిపారు



# శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సామూహిక విష్ణుసహస్ర నామస్తోత్ర పారాయణ స్తోత్రం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, బొల్లేపల్లి లలితాంబ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి ప్రవచనం చేస్తూ పాలకులకు ప్రజలు సహకరించాలని, అమ్మవారిని స్తుతించడం ద్వారా భగవాన్ శంకరాచార్యుల వారికి విముక్తి కలిగిందన్నారు. అమరావతి ఆర్థిక సమస్యల నుండి విముక్తి కొరకు పారాయణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగనాయకమ్మ భాగవత గోష్టి బృందంచే కనకధారా, శ్రీలక్ష్మష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామాన్ని 108 సార్లు సామూహిక పారాయణం చేశారు.

# ఈనెల 30న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న బిఆర్ యస్వంత్ రావ్ అంబేద్కర్



కొల్లిపర,మేజర్ న్యూస్:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయాలని అంబేద్కరైట్ ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యాంద్రపాటి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పాతబొమ్మువానిపాలెంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ సభ ఈనెల 30 సాయంత్రం ఐదు గంటలకు జరగనుందని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలిపారు.ఈ విగ్రహావిష్కరణకు అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యస్వంత్ రావ్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నానన్నారు.సభకు ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్,చరిత్రకారుడు బొనిగల రామారావు,హై కోర్టు న్యాయవాది ఛందోలు శోభారాణి,ఏఎన్యూ ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి తదితరులు పాల్గొంటారని చెప్పారు.దావులూరు అడ్డ రోడ్డు నుంచి సభ వరకు ర్యాలీ నిర్వహించామన్నారు.నాగార్జున కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కారుమంచి రవికుమార్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని తెలియజేసేందుకు నిర్వహించే కార్యక్రమం విజయవంతం కావాలన్నారు.విగ్రహావిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పిల్లి జయపాల్,తూమాటి అంబేద్కర్,దాసరి చినచంటిబాబు,పిల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభమైన బడిబాట



**మేడికొండూరు మేజర్ న్యూస్:** తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం ఆధ్వర్యంలో ఐసిడిసిఐ అధికారిని ప్రసూన ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పేరేచర్ల లోని ఉర్దూ పాఠశాల అందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింటా తిరిగి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సాబిర అంగన్వాడి ఆయా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నుండి మొదటి తరగతి వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు

# ఫిరంగిపురం లో ఘనంగా కన్యకా పరమేశ్వరి మాత వార్షికోత్సవం...



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మరియు నగరేశ్వర స్వామి వార్ల ఆరవ వార్షికోత్సవ మహోత్సవములు ఫిరంగిపురం ఆర్యవైశ్య సంఘం వారిచే అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం అమ్మవారికి అభిషేకములు అనంతరం అమ్మవారి కళ్యాణం సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం పల్లకి సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ కు ఏర్పాట్లు పూర్తి...ఎండీఓ కె ప్రభాకర్ రావు

**మేడికొండూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పాలనాధికారిణి నాగలక్ష్మి ఆదేశాల మేరకు మేడికొండూరు మండలంలోని అన్ని గ్రామాల పింఛన్ దారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు పింఛన్ దారుల ఇంటి వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ అందజేస్తామని మేడికొండూరు ఎంపీడీవో ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడికొండూరు మండలం మండలంలో8.036 పింఛన్ దారులకు 5 కోట్ల 48 లక్షల 66,500 నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# ఆర్.వి.ఆర్ అండ్ జె.సిలో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా... ఆంధ్ర రాష్ట్రం మొత్తం విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు డైరెక్టర్ అఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ అండ్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చౌడవరంలోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వివిధ సందర్భాల్లో సంభవించే పలు రకాల విద్యుత్ ప్రమాదాలను గూర్చి ఆమె వివరిస్తూ, వాటి నుండి కాపాడుకొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు అధ్యాపకబృందానికి తెలియజేసారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ 1991 – 2015 మధ్య కాలంలో యునైటెడ్ అఫ్ స్టేట్స్ లోని వివిధ దేశాలలో విద్యుత్ ప్రమాదాల శాతం తగ్గుతూ ఉంటే.. మన దేశంలో విద్యుత్ ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటం బాధాకరమని, అవగాహనా లోపమే ఇందుకు ముఖ్య కారణమని అందుకోసం వాటిని నివారించేందుకు విద్యుత్ భద్రతా అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపడం జరుగుతుందని వివరించారు. ఇందులో విద్యార్థులు కూడా భాగస్వామ్యం వహించాలని, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ (ఏ ఐ) సాంకేతికతను ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లకు అనుసంధానంతో పలు దశల్లో జరిగే విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రక్రియ విధానం రూపొందించబోతున్నట్లు ఈ సందర్భం గా ఆమె వివరించారు. విద్యుత్ వినియోగంలో భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నియంత్రణ దిశగా విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అడ్వాన్స్ సేఫ్టీ ప్రొటెక్టర్ డివైజ్ లను



ఆవిష్కరించాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ ,ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా తమ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొంటూ ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖా అధికారులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, గుంటూరు ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ వై .ప్రసాద్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ టెక్నికల్ వి.జయబాబు, గుంటూరు డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ పి. బాలకృష్ణ ,గుంటూరు వెస్ట్ డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇనిస్పెక్టర్ గీత, కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా: కె. చంద్రశేఖర రావు, డా: కె. రాధారాణీ, డా: స్వర్ణ శ్రీ, కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విధ్యర్థులకు త్రిపుల్ యస్ కార్యక్రమం నిర్వహిస్తాం

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గుంటూరు తూర్పు నియోజకవర్గం 15 వా వార్డు సంగడిగుంట చలమయ్య హై స్కూల్ నందు విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా.. నసీర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు త్రిపుల్ యస్ కార్యక్రమం రానున్న 3 నెలలో చదువుతోపాటు క్రీడలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం స్టడీ, స్పోర్ట్స్, స్కిల్స్ తూర్పు నియోజకవర్గంలో చేపడతామన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగి ఉన్నారు. స్కూల్స్ డెవలప్మెంట్ విషయంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,మినరల్ వాటర్, విద్యార్థులకు చదువుకొవటానికి ఎటువంటి అవసరతులు ఉన్నాయో వాటన్నిటి మీద దృష్టి సారించి అనేకమైనటువంటి మౌలిక సదుపాయాలను విద్యార్థులకు ఏర్పాటు చేస్తామన్నారు. చదువుకునే ప్రతి పేద విద్యార్థికి తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇస్తామన్నారు.ఒకవేళ ఒకే కుటుంబమూలో ముగ్గురు ఉన్నా కూడా ఒకొక్కరికి 15000 చొప్పున వారికి అందజేస్తామన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రతి తల్లి తండ్రి పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. కార్యక్రమం లో చలమయ్య కాలేజీ ప్రెసిడెంట్ శివ శంకర్ రావు,రామ కృష్ణ ప్రభు,బీజేపీ ఆధ్యక్షులు వనమా నరేంద్ర,వేముల జ్యోతి శ్రీనివాస్, రాఘవరావు,ప్రసాద్, సూర్య నారాయణ,గోళ్ల ప్రభాకర్ చిన్న బుజ్జి, మాలకొండయ్య,అంజయ్య ప్రసాద్, కరీముల్లా, పద్మనాభం, శ్రీనివాస్ రెడ్డి. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** శుక్రవార మంగళగిరిలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు మొహమ్మద్ నసీర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకి మనం తోడుగా ఉండి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసిర్ కోరారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్,గోళ్ళ ప్రభాకర్,ఎల్లావుల అశోక్, మహంకాళి నరసింహారావు,వేల్చూరు కిరణ్,ఏడుకొండలు,మైనారిటీ నాయకులు కరీముల్లా,చిన్న బుజ్జి, తదితరులు కలిశారు.





# బిసిలకు మరోసారి పట్టం కట్టిన సీఎం చంద్రబాబు

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ యాదవ్ ను నియమించి చంద్రబాబు నాయుడు మరోసారి బీసీలకు పట్టంకట్టారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ జాతియ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన పల్లా శ్రీనివాస రావుకి ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు శాలువా కప్పి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గన్నవరంలో స్పందన పాఠశాల ఉండటం మా అదృష్టం



## స్పందన బాలుడు తల్లిదండ్రులు పొట్లూరి చైతన్య, రమ్య

**గన్నవరం, జూన్ 28, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రాంతంలో స్పందన మానసిక వికాస కేంద్రం ఉండటం మా అదృష్టమని స్పందన బాలుడు హర్షిత్ తల్లిదండ్రులు పొట్లూరి చైతన్య, రమ్య తెలిపారు. గన్నవరం మండలం లో దావాజీగూడెం లో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందనలో శుక్రవారం హర్షిత్ జన్మదినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్పందన బాలుడు హర్షిత్ తల్లిదండ్రులు చైతన్య, రమ్య మాట్లాడుతూ మా అబ్బాయి లాంటి పిల్లలకు స్పందన ఇక వరమని, ఇక్కడ ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని వారు తెలిపారు.స్పందన పాఠశాలకు వచ్చిన తరువాత మా అబ్బాయి ఎంతో మార్పు వచ్చిందని చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కు,సెక్రటరీ రజిత వెంకట్ వారు కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ స్పందన లో దివ్యాంగ బాలల అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని,ఇంత గొప్ప సేవ చెయ్యడం నా పూర్వజన్మ సుకృతమని వెంకట్ తెలిపారు. అనంతరం స్పందన బాలలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అక్షర శిఖరం రామోజీ పేరిట

## జర్నలిస్టులకు అవార్డులివ్వండి!



**సీఎంకు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు వినతి**

**విజయవాడ, జూన్ 28, మేజర్ న్యూస్ :** అక్షర శిఖరం, అక్షర యోధుడు దివంగత చెరుకూరి రామోజీరావు పేరిట వివిధ రంగాలకు చెందిన మీడియా జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలని సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ అకాడమీ ఉమ్మడి రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజె ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతి రావు ఓ ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. సరిగ్గా 50ఏళ్ల క్రితం విప్లవాత్మక భావాలతో ఈనాడు పత్రిక ప్రారంభించిన రామోజీరావు వేలాదిమంది యువకులకు శిక్షణ ఇచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. పత్రికా రంగం ద్వారా వివిధ రంగాల్లో ప్రజలకు ఎలా సేవలందించవచ్చో నిరూపించిన మహోన్నత వ్యక్తి అంటూ నిమ్మరాజు కొనియాడారు. ఎల్లవేళలా సమాజహితం కోరుకునే వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రామోజీరావు సంస్మరణ సభను నిర్వహించడమే కాకుండా ఆయన పేరిట విశాఖలో చిత్రనగరి, అమరావతిలో విజ్ఞాన కేంద్రం, ఒక రహదారికి ఆయన పేరిట నామకరణం చేస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. నేటితరం జర్నలిస్టులు ఆయన స్ఫూర్తితో రాణించేందుకు నిష్పక్షపాత రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలు, అలాగే ఈనాడు వసుంధర ప్రత్యేక పేజీ స్ఫూర్తితో మహిళా సమస్యల పట్ల పరిశోధనగాత్మక లేదా సమాజ హిత కథనాలు ప్రచురించిన, ప్రసారం చేసిన ఉత్తమ మీడియా జర్నలిస్టులకు ప్రతిఏటా రామోజీరావు పేరిట వర్ధంతి లేదా జయంతి నాడు ఆయన గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వమే అవార్డులు అందజేయాలని ఈమేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి చలపతిరావు లేఖ రాశారు.

### కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కోసం

## న్యాయవాదులకు పుస్తకాల పంపిణీ



**మైలవరం, 28 జూన్ మేజర్ న్యూస్ :** భారత దేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని రద్దు చేస్తూ కేంద్రంలో ప్రభుత్వం మూడు క్రిమినల్ కొత్త చట్టాన్ని జులై ఒకటో తేదీ నుండి అమలు చేయనున్నది. ఈ చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కోసం ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు డివి కృష్ణారెడ్డి సౌజన్యంతో మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పుడు ఉన్న ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ సాక్ష్య చట్టం ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్షా అధ్యయనం 2023లను జూలై 1వ తేదీ నుండి అమలు చేయనున్నారు. న్యాయవాదులకు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎడి ప్రసాద్, వీటి కిషోర్ ఆధ్వర్యంలో మైలవరం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ ఎం శివ పార్వతి చేత పుస్తకాలు పంపిణీ చేశారు.

## వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



నందిగామ, జూన్ 28, మేజర్ న్యూస్: పట్టణంలో పశు వైద్య శాఖ లో విధులు నిర్వహిస్తున్న ఉప సంచాలకులు కాటూరి వెంకటేశ్వరరావు ఈ నెల 30 నాడు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం సన్మాన కార్యక్రమం నందిగామ పశు వైద్య శాఖ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా జాయింట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా అధికారులు మండల అదికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూఈ నెలలో ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న కాటూరి వెంకటేశ్వరరావు చాలా కాలం పాటు పశు వైద్య శాఖలోనే పని చేస్తూ ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరణమ తప్పదని తెలిపారు. నందిగామలో సుదీర్ఘంగా ఏడు సంవత్సరాలు పాటు ఉద్యోగం పశువైద్య శాఖలో సేవలందించారు. నందిగామ వైద్యశాఖ సిబ్బంది రామస్వామి మాట్లాడుతూ ఆయన అందరితో స్నేహశీలితో, ఎవర్ని నొప్పించకుండా, కలివిడిగా కలిసిపోయి ఉండేవారని, తోటి ఉద్యోగులతో తోటి ఉద్యోగులతో సమానంగా పనిచేసేవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ విద్యాసాగర్,, మండల అధికారులు,నందిగామ పశువైద్య శాఖ సిబ్బంది, పాల్గొని ఉద్యోగ విరమణకు వచ్చిన అతిథులుశాలువ పులమాలతో ఘనంగా సన్మానించారు. నందిగామ వైద్యశాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు కొత్తపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు ఫైర్ స్టేషన్ అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్ తెలిపారు. కొత్తపేటలో చేబ్రోలు వినయ్‌కు చెందిన గృహం గురువారం అర్ధరాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని చుట్టుప్రక్కలకు మంటలు ఎగబాగకుండా మంటలను అదుపుచేశారు. ఈ అగ్నిప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించగా బాధిత కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు.

### మ్యాక్స్ ఫ్యాషన్‌లో అదిరిపోయే

## మాన్యా సెల్ ప్రారంభం

**అండర్ రూ.399లోపే అద్భుతమైన కలెక్షన్లు**

**అన్ని మ్యాక్స్ షోరూమ్స్‌ల్లో అందుబాటులోకి వచ్చింది.**

**మ్యాక్స్ ప్రియుల కోసం అదిరిపోయే ఆఫర్లు**




**విజయవాడ, జూన్ 28, మేజర్ న్యూస్ :** మ్యాక్స్ ఫ్యాషన్ అదిరిపోయే మాన్యా సెల్ ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యాషన్ ప్రియుల కోసం మ్యాక్స్ మాన్యా సెల్ రూ.399లోపే అందరికీ అందుబాటులోకి వచ్చింది. మరెక్కడాలేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని, అద్భుతమైన ఆఫర్‌లను మీకోసం అందిస్తుంది. మ్యాక్స్ మాన్యా సెల్ రూ.399 కంటే తక్కువ ధరకే అన్ని మ్యాక్స్ షోరూమ్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు మ్యాక్స్ తన ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. స్టైలిస్ట్ ఫ్యాషన్ ను ఎంతగానో ఇష్టపడేవారు ఈ మ్యాక్స్ మాన్యా సెల్ ఆఫర్స్‌తో థ్రిల్‌ను అనుభవించండి. మీరు ఈరోజు నుంచే మ్యాక్స్ ఫ్యాషన్స్ లో రూ.399 లోపే లభించే అద్భుతమైన కలెక్షన్లను మిస్ అవ్వకండి. మ్యాక్స్ ఫ్యాషన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా మ్యాక్స్ ప్రవేశపెట్టే ఉత్పత్తులకు, బ్రాండెడ్ క్లాతింగ్‌కు డిమాండ్ మాములుగా ఉండదు. అందుకే మ్యాక్స్ సంస్థ తన వినియోగదారులు, ఫ్యాషన్ ప్రియులకోసం ఇప్పుడు అతి తక్కువ ధరలో అదిరిపోయే కలెక్షన్లు మీ ముందుకు తెచ్చింది. మీరు ఈరోజే మ్యాక్స్ ఫ్యాషన్ స్టోర్స్ ను సందర్శించి, మాన్యా సెల్ అందుబాటులో ఉన్న స్టైలిష్ కలెక్షన్లను మీ ఇంటికిమ్యాక్స్ తీసుకుని వెళ్లండి.

### బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా

## పధకాలను పునః ప్రారంభించాలి

**ఇబ్రహీంపట్నం మండల బిల్డింగ్ వర్కర్స్, సిఐటియు యూనియన్స్**




**ఇబ్రహీంపట్నం, జూన్28, మేజర్ న్యూస్ :** బిల్డింగ్ వర్కర్స్ కు ఇసుక ఉచితంగా అందించాలి. సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే పథకాలు పునః ప్రారంభించాలి. బిల్డింగ్ కార్మికులు పెండింగ్ క్లైములు తక్షణమే చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి లేబర్ కమిషనర్లకు ఉత్తర్వులు ఇవ్వాలి. పనులు లేక ఆత్మహత్య చేసుకున్న భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు నుండి నిధులు విడుదల చేయాలి భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ ప్రమాదాలు జరిగి (చేతులు కాళ్లు కోల్పోయిన వారికి, పిల్లల పెళ్లిళ్లు చదువులకు) వారికి సంక్షేమ బోర్డు పథకాలు తక్షణమే అందించేందుకు చర్యలు తీసుకోవాలి. నూతన టిడిపి రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను పునః ప్రారంభించి బిల్డింగ్ కార్మికులను ఆదుకోవాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్ ఇబ్రహీంపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల వెంకటేశ్వరరావు పల్లెకంటి వీరయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని పనులు లేక ఇసుక లేక వలసలు వెళ్ళి ఆత్మహత్యలకు చేసుకున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకని ప్రజలకు అందించి భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలని, గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు బోర్డు ద్వారా కార్మికులకు పెండింగ్ క్లైములు అందజేయాలని లేబర్ కమిషనర్లకు ఆదేశాలు ఇవ్వాలని నేటికీ పిల్లల పెళ్లిళ్లు, పనులు వద్ద ప్రమాదాలు జరిగి చేతులు కాళ్లు కోల్పోయిన, చనిపోయిన భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైములు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియుగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం వర్కర్స్ యునియన్ సిఐటియు నాయకులు జి శ్రీకాంత్, షేక్ ఫిరోజ్, యం రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో మంచి ఫలితాలు



## భువనేశ్వరిని కలిసిన టీడీపీ నేతలు

చల్లపల్లి, మేజర్ న్యూస్ జూన్ 28 : చల్లపల్లి మండలం పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్కు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని స్థానిక ప్రముఖులు, టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, యువ పారిశ్రామికవేత్త గుత్తికొండ వంశీకృష్ణ, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నేతలు వేమూరి రమేష్ బాబు మేకా వెంకటేశ్వరరావు, మేకా పెద్దబ్బాయ్, మల్లంపల్లి శివకృష్ణ, వక్కలగడ్డ శివరామకృష్ణ, వాసిరెడ్డి రాకేష్, చోడాబత్తిన ఆదినారాయణ తదితరులు భువనేశ్వరిని కలిశారు.

## టీడీపీ నూతన రాష్ట్ర అధ్యక్షులుకి శుభాకాంక్షలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.

## శుభాకాంక్షలు తెలిపిన కొనకళ్ళ, నెట్టెం రఘురామ్



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : అమరావతి ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా కార్యకర్తల సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్.

## శుభాకాంక్షలు తెలిపిన టీఎన్టీయూసీ నాయకులు



విజయవాడ, జూన్ 28, మేజర్ న్యూస్ : మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకార మహోత్సవం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం చేసిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & జోన్ – 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & జోన్ – 4 ఇంచార్జ్ అంబూరు సింధుజ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబూరు మల్లికార్జునరావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మంతి గణపతి, హిందూపురం జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పళ్లెం సుబ్బారావు, బిసి సెల్ మైలవరం నియోజకవర్గం అధికార ప్రతినిధి వేముల వెంకటకృష్ణ, దర్శి వేణుగోపాలరావు నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**చల్లపల్లి, జూన్ 28, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడటంతోపాటు, తరగతి గదులు, హాస్టల్ గదులు, వసతి సౌకర్యాలను పరిశీలించారు. భోజనశాలను పరిశీలించి భోజనం ఎలా ఉందో చూడటంతోపాటు పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, 1997లో చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్టు ప్రారంభించారని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు ఆపదలోని జీవితంలో వెలుగులు నింపుతుందనే ఆలోచనతో బ్లడ్బ్యాంక్ ఏర్పాటు చేయటం జరిగిందనీ, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో ట్రస్ట్ హైస్కూల్, మహిళా కళాశాల, చల్లపల్లిలో హైస్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గండిపేటలో విద్యాసంస్థ నిర్వహణలో వచ్చే లాభాలను చల్లపల్లి విద్యాసంస్థ నిర్వహణకు వినియోగిస్తామన్నారు. అనాథ పిల్లలు, తల్లిదండ్రులు పోగొట్టుకున్న టీడీపీ కార్యకర్తల పిల్లలకు ఇక్కడ చదువుచెప్పటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకూ 6500 మందికి పైగా పిల్లలు చదువులు పూర్తిచేసుకుని వెళ్లటం సంతోషకరమన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో భవప్నసాయి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. చల్లపల్లి ఎన్టీఆర్ స్కూల్లో మంచి ఫలితాలు వస్తాయనీ, విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ, ఒక్క పిలుపుతో తరలివచ్చి సేవలందించే వాలంటీర్లు ఉండటం సంతోషదాయకమన్నారు. సంజీవిని క్లినిక్ను సాలూరులో ప్రారంభించామనీ, మెడికల్ సర్వీస్ అందుబాటులో లేని ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహించదలచినట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో క్లినిక్లు ప్రారంభించామనీ, ఇంకా కొన్ని చోట్ల ప్రారంభించనున్నట్లు చెప్పారు. మొబైల్ బస్ ద్వారా సైతం వైద్యసౌకర్యాలు అందించనున్నట్లు వివరించారు. మహిళల స్వయం ఉపాధికి కుప్పంలో మూడు నెలల టైలరింగ్ శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించేలా ఈ స్వయం ఉపాధి శిక్షణ చేపట్టామనీ, తద్వారా భవిష్యత్తులో చిన్నతరహా ఉద్యోగాలు పొందేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలి విద్యార్థులకు సందేశం హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడిన భువనేశ్వరి వారికి చక్కటి సందేశమిచ్చారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన విషయాన్ని వారికి తెలియచేస్తూ అదే స్ఫూర్తితో అందరూ చదవాలనీ, మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఎన్టీఆర్ స్కూల్లో చదువుకోవటం అదృష్టమనీ, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానంలో నిలవాలనే లక్ష్యంతోనే చదవాలన్నారు. చదువుతోపాటు గేమ్స్ లోనూ ప్రతిభ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూధనరావు, హైస్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వసంత



ఇబ్రహీంపట్నం, జూన్28, మేజర్ న్యూస్ : ఏపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, నవ్యాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం మహోత్సవం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శుక్రవారం ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు.

## శ్రీనివాసరావుకి ఎమ్మెల్యే సౌమ్య శుభాకాంక్షలు



నందిగామ, జూన్ 28, మేజర్ న్యూస్ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్టీఆర్ భవన్లోన బాధ్యతలు పల్లా శ్రీనివాసరావు స్వీకరించారు.మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో టీడీపీ నూతన అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శుభాకాంక్షలు తెలిపిన చింతాడ బ్రహ్మానంద రావు



ఇబ్రహీంపట్నం, జూన్28, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, నవ్యాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం మహోత్సవం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శుక్రవారం ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు కి డాక్టర్ చింతాడ బ్రహ్మానంద రావు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కు తొలి రకాల బీసీల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం తన వంతు సాయం అందిస్తుందని బ్రహ్మానందరావు తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కార దిశగా కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర నడుం బిగించారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'రచ్చబండ' కార్యక్రమానికి రూపకల్పన చేశారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రతి శనివారం ఈ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 8-11 గంటల వరకు పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి వినతులు స్వీకరిస్తారని మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపారు.

# పారదర్శక పాలన అందించాలి



**అధికారులలో జవాబుదారీతనం ఉండాలి**

**ధర్మో రక్షతి రక్షత:**

**పేద ప్రజల సమస్యలపై స్పందించే కలెక్టర్ ఉండటం అదృష్టం**

**సామాన్యులు సైతం నేరుగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవాలి**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పేద ప్రజల సమస్యపై స్పందించే కలెక్టర్ ఉండటం జిల్లా ప్రజల అదృష్టం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ రెవెన్యూ సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ కె చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, జెసి గీతాంజలి శర్మ లు విచ్చేసారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్‌కు మండలి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతివృష్టి, అనావృష్టి సమస్య, ప్రకృతి విపత్తుల సమస్యలతో గత 5 ఏళ్ళలో డ్రైనేజీల నిర్వాహణ వైఫల్యంతో కొద్ది పాటి వర్షాలు కురిసిన



రైతులకు కలిగిన అపార నష్టం దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని డ్రైనేజిలలో తూటికాడ, గుర్రపు డెక్క సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌ను అడిగిన వెంటనే నిధులు కేటాయించి షార్ట్ టెండర్ ద్వారా పనులను చేపట్టినట్లుగా చెప్పారు. ఆయనకు నియోజకవర్గ రైతుల తరుపున ప్రత్యేక అభినందనలు చెప్పారు. గతంలో బి.ఆర్ మీనా ప్రత్యేక చొరవతో అవనిగడ్డ నియోజకవర్గంలో 40 గ్రామాలను సంపూర్ణ అక్షరాస్యత గ్రామాలుగా తీర్చిదిద్దామని, సమాజంలో మార్పు తెచ్చే వినూత్న కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ అవనిగడ్డ నియోజకవర్గాన్ని వేదికగా ఎంచుకుంటే తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. నూతన ప్రభుత్వంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు జవాబుదారీ పాలన, పారదర్శక పాలన అందించాలని మండలి కోరారు. ఎం.ఎల్.ఎ చెబితేనే పని చేస్తామనే పరిస్థితి రాకుండా సామాన్యులు, అతిసామాన్యులు కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి నేరుగా పనిచేయించుకునే పరిస్థితి రావాలన్నారు. ప్రకృతి వనరులు పరిరక్షణ అంశంలో గడిచిన 5 సంవత్సరాలు కొనసాగిన పరిస్థితి పునరావృతం కాకుండా బుసక, మట్టి, ఇసుక వంటి విషయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. ఇకనుండి పారదర్శక, చట్టబద్ధంగా పరిపాలన సాగాలని, గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు ఆపిన పరిస్థితి పునరావృతం చేయవద్దని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు కొనసాగించాలని, నిధులు మంజూరు అయి ఉన్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలని కోరారు. జల్‌జీవన్ మిషన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లను పిలిచి పనులు వెంటనే పూర్తి చేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తమ అనుభవంతో తమ స్థాయిలోని ప్రతి ఒక్క సమస్య పరిష్కారం చేయాలని తమ పరిధిలో పరిష్కారం కాకపోతే తన దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ చెబితేనే పనిచేస్తాం అనే పరిస్థితి ఉండకూడదని ప్రతి శాఖలో చేపట్టిన పనులు పురోగతిపై నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఎప్పుడు అవసరం అయిన ఖచ్చితమైన సమాచారం ఇచ్చేలా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ జిల్లా అధికారులు మాట్లాడుతూ బండికోళ్ళంక బ్యారేజ్ నిర్మాణానికి డి.పి ఆర్ నియోజకవర్గంలో 7 అవుట్ ఫాల్స్ స్లూయిజ్‌లు, పులిగడ్డ ఆక్విడేట్ మరమత్తులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. మత్స్యశాఖ అధికారులు అవనిగడ్డలో తమకు ప్రత్యామ్నాయ భవనంలో కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. డ్వామా సమీక్షలో కరకట్టలు, చెరువులు, రహదారుల వెంట మొక్కలు నాటాలని ఎం.ఎల్.ఎ సూచించారు. పంచాయితీ రాజ్ సమీక్షలో పెండింగ్‌లు, గ్రామీణ రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని మండలి సూచించారు. జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేయిస్తే నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ సమీక్షలో హౌసింగ్ కాలనీలలో మౌళిక సౌకర్యాలపై అనుబంధ శాఖ అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆర్.డబ్యూ.ఎస్ అధికారుల సమక్షంలో ఫిల్టర్ బెడ్స్ రిపేర్ చేయించాల్సిన ఆవశ్యకతను అధికారులు వివరించారు. వర్షాలు పరిస్థితిని అంచనా వేసుకుని ముందు చూపుతో అవసరం అయిన గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు సిద్దంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ననూతన చెరువుల ఏర్పాటుకు అనువైన స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మండలి తనయుడు,నియోజకవర్గ యువనాయకుడు మండలి వెంకట్రామ్, డి.ఇ.ఓ తహేరా సుల్తానా, అన్ని శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవస్థానంకు ఫ్రిజ్ బహుకరణ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం మచిలీపట్నం కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో పూజా సామాగ్రి పాలు, పళ్ళు, పువ్వులు నిల్వ ఉంచుకునేందుకు ఫ్రిజ్ ను లంకిశెట్టి బాలాజి బహుకరించారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో పూజా సామాగ్రిలో భాగమైన పూలు పళ్ళు పాలు నిల్వ ఉంచుకొనుటకు రిఫ్రిజిరేటర్ కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ కు సభ్యులకు అందజేశామని ముక్కోటి దేవతలు కొలువై ఉన్న ఈ దేవస్థానంలో అనునిత్యం పూజలు జరుగుతూ ఉంటాయని దేవస్థాన ప్రతినిధులు కోరికపై ఫ్రిజ్ ను బహుకరించామని తెలిపారు. దేవస్థాన చైర్మన్ మామిడి మురళికృష్ణ మాట్లాడుతూ దైవం మానవ రూపేనా అన్నట్టుగా బాలాజీ సేవలు నిరూపమానమని అడిగిన వెంటనే దేవస్థానానికి ఫ్రిజ్ ను బహూకరించారని బాలాజీ కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేద పండితులతో ఆశీర్వచనం తో పాటు చిరుసత్కారం చేసామని తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు లంకిశెట్టి బాలాజి అని కరోనా విపత్కర పరిస్థితుల్లో వేలాదిమందికి చేయూతనిచ్చి



మానవ సేవే మాధవ సేవ అంటూ ఆదర్శంగా నిలిచారని కన్యకా పరమేశ్వరి దేవస్థానంకు ఫ్రిజ్‌ను బహుకరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజి, మామిడిమురళి, గడ్డంరాజు, సామా కాంతారావు, హయగ్రీవరావు, ఉడత్తు శ్రీనివాసరావు, గాదెవెంకట రమణ ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీవీఎన్ జయంతి ఉత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో భారతమాత ముద్దు బిడ్డ, భారతదేశం గర్వించతగ్గ అగ్రగణ్య ప్రముఖులు, దక్షిణ భారతదేశంలో ప్రధాని పదవిని నిర్వహించిన మొదటి వ్యక్తి సుదీర్ఘ రాజకీయ అనుభవగ్నులు, బహు భాషా కోవిదులు పాలపర్తి వెంకట నరసింహారావు 103 వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని పి.వి నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. పి.వి నరసింహారావు దూరదృష్టి యొక్క చాకచక్యం భారతదేశంలో సరళీకరణ మార్గం వైపు నడిపించిందని భారతదేశం ఆర్థికంగా, ఆర్థిక సంస్కరణల దార్శనికుడు అగ్ర రాజ్యంగా ఎదగకల్గిందంటే పి.వి నరసింహారావు కృషి ఎంతో ఉందన్నారు. భారతదేశ ఆర్థిక సంస్కరణ పితామహుడు భారతదేశానికి ప్రధానమంత్రిగా మన తెలుగువారు అయిన పి.వి నరసింహారావు పరిపాలించి భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి వ్యవస్థను తిరిగి పట్టాలు ఎక్కించిన ఘనత పి.వి నరసింహారావుకే దక్కిందన్నారు. అటువంటి మహానుబావుడి జయంతి ఉత్సవం జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, మండలి శేషగిరిరావు, బచ్చు రఘునాథ్, ఎం.పి.టి.సి బొప్పన బాణు, ఎం ఆదినారాయణ రావు, దున్నా రాజేష్, యలవర్తి ఆది, కోట సాయి, పులిగడ్డ నాంచారయ్య, యలవర్తి అంకినీడులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అధికారులపై మండలి, కలెక్టర్ మండిపాటు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అధికారుల తీరుపై కలెక్టర్ డి.కె బాలాజీ, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్‌లు మండిపడ్డారు. శుక్రవారం అవనిగడ్డలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి అధికారులపై జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ చేపట్టిన పనులపై సరైన అవగాహన లేకుండా జిల్లా అధికారులు సమావేశానికి రావడమే కాకుండా పనుల గురించి వెల్లడించడంపై కలెక్టర్ అధికారులను నిలదీశారు. సమావేశానికి వచ్చే సమయంలో జిల్లా స్థాయిలో చేపట్టిన కార్యక్రమాలు, పనులపై ఒక నిర్దిష్ఠమైన ప్రణాళికతో ఉండాలని, ఆ విధంగా లేకపోతే క్షమించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని బాలాజీ హెచ్చరించారు. జగనన్న కాలనీల మెరక పనులపై బుద్ధప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయాంలో నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలకు సంబంధించి ఎన్ని లే అవుట్‌లకు మెరక పనులు చేశారు, ఎన్ని చేయలేదు అందుకు సంబంధించిన వివరాలను ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ డ్వామా పి.డి ని ప్రశ్నించారు. అంతేకాక కాలనీల మెరక పనుల పేరుతో తోలిన మట్టి అంతా ఏమైంది అనే ప్రశ్నకు పి.డి నుండి ఎటువంటి సమాధానం లేకపోవడంతో బుద్ధప్రసాద్ కొద్ది అసహనం వ్యక్తం చేశారు. తీరుతిప్పు లేకుండా ఉన్న కాలనీల పరిస్థితి ఏమిటి అని, ఎప్పుడు మెరుగుపడతాయని అధికారులను మండలి ప్రశ్నించారు. దానికి సమాధానంగా అధికారులు మౌనం వహించడమే పరిపాటి అయ్యింది.

## డైనేజీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



**ఇబ్రహీంపట్నం, జూన్ 28, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో మూలపాడు గ్రామంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులు గరికిపాటి శివ, కాకి నాగరాజు, జొన్నలగడ్డ వాసు, గంజి ఏసుబాబు ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో గ్రామాలను సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, తెలుగు మహిళా నేత జె మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, భారతరత్న అవార్డు గ్రహీత అయిన మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, వివిధ సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మాజీ తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా విగ్రహ కమిటీ కార్యదర్శి, టీడీపీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ పక్కన గల, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, పీవీ అభిమానులు, పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మన ఏకైక తెలుగు ప్రధానమంత్రిగా, మన దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. పీవీ నరసింహారావు దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మచిలీపట్నంతో పీవీ నరసింహారావుకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. సూక్ష్మ బుద్ధి గల రాజకీయ చతురతతో, విశిష్ట గుణ సంపదతో, నిరంతరం అధ్యయన విద్యార్థి లాగా నేర్చుకునే వారు పీవీ నరసింహారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు కు ఉన్నదంతా పేద ప్రజల కోసం ఇచ్చి, ప్రధానమంత్రి స్థాయిలో కూడా ఒక సామాన్య వ్యక్తి లాగా ఉండేవారన్నారు. దక్షిణ భారత ఆత్మ గౌరవ కేతనం మన పీవీ నరసింహారావు అన్నారు. జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణలను అమలు చేసిన పీవీ నరసింహారావుకు కూడా మన వ్యవసాయక సమాజం ఖచ్చితంగా రుణపడి ఉండాలి అన్నారు. పీవీ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామీణ సమాజంలో భూస్వామ్య, పెత్తందారీ తనాన్ని బలహీన పరచాలని నిశ్చయించుకున్నారు. ఆగస్టు 30,1972లో భూసంస్కరణల చట్టాన్ని రూపొందించి జూన్ 1, 1973న అమల్లోకి తెచ్చారు అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పీవీ నరసింహారావు చేసిన సంస్కరణలు ద్వారా భారతదేశం ఒక వెలుగు వెలిగిందని, దేశంలో అన్ని రంగాలను ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి చేశారు అన్నారు. అప్పటి ఫలాలను నేడు పీవీ సంస్కరణల వల్ల మనం అనుభవిస్తున్నాము అన్నారు. బిజెపి నాయకుడు పంతం గజేంద్ర మాట్లాడుతూ పీవీ నరసింహారావు సేవలను గుర్తించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు ను వాడుకుని వదిలేసిందని, స్వర్గీయ పీవీకి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతరత్న బిరుదుతో గుర్తింపునివ్వడంతో తెలుగు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎండి ఇలియాస్ పాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, నాలి మాధవ, కట్టా దుర్గారావు, ఆళ్ల మాధవ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్, మరకాని సమత కీర్తి, గుమ్మడి విద్యాసాగర్, మాదివాడ వెంకట నరసింహారావు,కర్రెద్దు సుశీల, లతీ ఫున్నీసాబేగం, లంకే శేషగిరిరావు, జనసేన పార్టీ నాయకులు, గడ్డం రాజు, వంపు గడల చౌదరి, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, కే శేషయ్య నాయుడు, బీసీ సంఘం నాయకుడు, కుక్కల వీర వెంకట సత్యనారాయణ, బ్రాహ్మణ సంఘం నాయకులు, వేమూరి రామకృష్ణారావు, మోపర్తి సుబ్రమణ్యం, వింజమూరి శివరాం, బ్రహ్మానందశాస్త్రి, లల్లా కుటుంబ శాస్త్రి, పి.వి.ఫణి కుమార్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, సుందర్ రావు, ఎల్ఐసి నాయకులు, వేము కోటేశ్వరరావు, తదితరులతో పాటు పీవీ ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మెగా జాబ్ మేళా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం – జిల్లా ఉపాధి కల్పన శాఖ, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జూన్ 29వ తేదిన శనివారం 9:30 గంటల నుండి మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజ్‌లో మేగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. అని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేగా జాబ్ మేళాలో హెటిరో లాబ్స్, పేటియమ్, అరబిందో, యలమంచిలి ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ సి ఎల్ ఇండస్ట్రీస్, యాక్ట్ ఫైబర్ నెట్,అపోలో, కాస – కియా మోటార్స్,ధ్రువంత్ సొల్యూషన్స్,మాత్రె హెచ్ ఆర్ ఇండియా,డామినీర్ ఇంటీరియర్స్,ఎలక్ట్రానిక్స్,ఎన్ ఎస్ ఇన్స్యుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,లార్సెన్ & టబ్రో లిమిటెడ్ ఎల్ & ఆర్, ఏజోన్ సెక్యూరిటీ సోల్యూషన్స్,బి.జెడ్ ఫైనెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీల్లో పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జీతభత్యం 14 వేల నుండి 25వేల వరకు వేతనం లభిస్తుందని తెలియపరిచారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎన్.ఎ.అమ్.స్కిల్.ఇన్ వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు.ఇతర వివరములకు 8142416211(వాట్సప్ కాల్)నెంబర్ సంప్రదించవచ్చుని తెలిపారు.

## ఎంపీపీ పాలడుగు జ్యోత్స్నను ఘనంగా సత్కరించిన డెమొక్రటిక్ పీఆర్టీయు మండల శాఖ



**ఇబ్రహీంపట్నం, జూన్ 28, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ను డెమొక్రటిక్ పీఆర్టీయు ఇబ్రహీంపట్నం మండల శాఖ వారు ఘనంగా సత్కరించారు. ఢిల్లీలోని నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శిక్షణ తరగతులను ఎంపికైన ఎంపీపీ దిగ్విజయంగా ముగించుకుని వచ్చిన సందర్భంగా ఇబ్రహీంపట్నం లో మండల పరిషత్ కార్యాలయములో ఎంపీపీ జ్యోత్స్న ను శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, మెమొంటోను అందజేసారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్బర్ పాషా, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ పాషా, మండల కార్యదర్శి బాజీ, ఆలియా భేయకుండా సైదాని పాల్గొన్నారు.

## కృషి, పట్టుదలతో ఉత్తమ ర్యాంకులు



**గన్నవరం, జూన్ 28, మేజర్ న్యూస్ :** కృషి, పట్టుదలతో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చని వి కె ఆర్ కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి, కార్యదర్శి జి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం శుక్రవారం కళాశాలలో జరిగింది. వారు మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు సాంకేతిక రంగాలలో రాణించేలా స్వయం శక్తిని పెంచుకోవాలన్నారు. మీరు బాగా చదువుకోవడంతో పాటు మీ పక్కన ఉన్న విద్యార్థులను కూడా బాగా చదివించడానికి ప్రయత్నించాలన్నారు. మనం ఎదగడంతో పాటు మన స్నేహితులను ఎదగేలా చేయడం మంచి అలవాటు అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు పోటీపడేలా చదువుతున్న విద్యార్థులు అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. చదువు విషయంలో విద్యార్థులకు ఎప్పుడు యాజమాన్యం అండగా ఉంటుందన్నారు. మెరిట్ విద్యార్థులు వీరే.. ఎంపీసీ మొదటి సంవత్సరంలో.. డి అనుష్క 462/470, ఎం యశస్విని 458/470, ఎం శివ నగేష్ 437/470, ఎస్ రేఖా మారుతి 420/470, జి. దీపిక 406/470, బైపీసీలో.. హర్షిని 425/440, షకీన షాలోమ్ 415/470, సీఈసీలో దివ్య సాయి 454/500, డి. హాసిని 419/500 మార్కులతో టాప్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.



# క్యారీ బ్యాగ్లు, టీ గ్లాసులు నిషేధించండి

### ప్రజల అవగాహనతోనే నిషేధం విజయవంతం

### స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాలపై అభినందనలు జిల్లా కలెక్టర్ డికె. బాలాజీ

**చల్లపల్లి, మేజర్ న్యూస్ జూన్ 28 :** స్వచ్ఛ చల్లపల్లి గ్రామంలో పర్యావరణానికి హానికలిగించే క్యారీ బ్యాగ్లు, టీ గ్లాసులను నిషేధించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె. బాలాజీ సూచించారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లిలోని సంపద తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కలిసి పరిశీలించారు. వర్మికంపోస్టు తయారీని, డంపింగ్ యార్డులోని చెత్తను పరిశీలించిన కలెక్టర్ చెత్త సేకరణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ద్వారా చల్లపల్లిలో సాధించిన ప్రగతిని, మొక్కల పెంపకం, స్వచ్ఛ కార్యక్రమాల వివరాలను స్వచ్ఛ సారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలో క్యారీబ్యాగ్ వాడకం రద్దుచేయాలనీ, ఆ అధికారం గ్రామ పంచాయతీకి ఉందన్నారు. విక్రయదారులకు నచ్చచెప్పటం, ప్రజలకు అవగాహన కల్పించటం ద్వారానే నియంత్రణ సాధ్యమవుతుందనీ, ఘర్షణ వాతావరణం కలగకుండా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ నిషేధాన్ని అమలుపరచాలని తెలిపారు. చల్లపల్లికి మరోసారి వస్తాననీ, అందరితో సమావేశం ఏర్పాటుచేద్దామని కలెక్టర్ చెప్పారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాల నిర్వహణపై వైద్య దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డయేరియా బాధితులను పరామర్శించిన సీపీఎం రాష్ట్ర,జిల్లా బృందం




**వత్సవాయి జూన్ 28 మేజర్ న్యూస్ :** డయేరియా బాధిత మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. నీటి కాలుష్యం తోనే మండలంలో ప్రధానంగా నమోదవుతున్న డయేరియా కేసులు. మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ బాబురావు డయేరియా బాధితులను పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ వైద్య అధికారిని అర్పితాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల కాలం నుండి అతిసారి డయేరియా మంచినీటి కలుషితం వలనే డయేరియా వ్యాధి విస్తారంగా వ్యాపించిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ లైన పంచాయతీలైనా త్రాగునీటిని స్వచ్ఛంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని విచిత్రమైన విషయం ఏమిటంటే ఒకవైపు మంచినీటి కొరత ఉన్నది. మరొకవైపు నాణ్యత ప్రమాణాలు లేని మంచినీరు అర కొరకు గా అందుతుందని చాలీచాలని నీటిలోనే ప్రజలకు రోగాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తూ సమగ్రస్థాయిలో పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచాలని నూతన రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి పై ప్రత్యేక దృష్టి సారించి నానితో ప్రమాణాలతో కూడిన మంచి నీటిని అందించడంతో ప్రజా ఆరోగ్యం మెరుగుపడుతుందని త్రాగునీటి పైపులైను తక్షణమే మార్చాలని అదేవిధంగా డయేరియా వలన మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ సైదులు టి.రమేష్ బి.రాము ఎం.చంద్రశేఖర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత తెలుగు మహిళా నేత అంత్యక్రియలు

## నివాళులు అర్పించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు



**గన్నవరం,(ఉంగుటూరు), జూన్ 28, మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర లోని షిరిడిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ భౌతికకాయాన్ని ఆమె స్వగ్రామం పెద్దఆవుటపల్లి లోని స్వగృహానికి శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గ టీడీపీ నేత యార్లగడ్డ సతీష్, రాష్ట్ర టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), దొంతు చిన్నా, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మండల టీడీపీ నాయకులు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ రైతు సంఘాల నేతలు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, కొండేటి వెంకటేశ్వరరావు, గూడవల్లి నరసింహారావు, కలపాల కిరణ్, రాష్ట్ర తెలుగు మహిళా నేతలు మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మీ, జిల్లా తెలుగుమహిళా నేతలు తలశిల స్వర్ణలత, పొదిలి లలిత, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, మండల తెలుగు మహిళా నేతలు నెక్కంటి శ్రీదేవి, చిక్కవరపు నాగమణి, గరికపాటి నాగలక్ష్మి తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు మండవ రమ్యకృష్ణ భౌతికకాయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఉంచి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దఆవుటపల్లి నుండి కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుండి వచ్చిన మండవ రమ్యకృష్ణ గత వైసీపీ ప్రభుత్వంలో ఆమెపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బెదరకుండా, ఆమె చిన్న పిల్లల్ని సైతం కుటుంబానికి విడిచి వీరోచితంగా పోరాటం చేశారని, కృష్ణాజిల్లాలో, గన్నవరం నియోజకవర్గంలో, తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు మహిళలకు ఆదర్శంగా నిలిచారని, ఆమె మరణం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చే యువ మహిళా కార్యకర్తలు, నిజాయితీగా, పట్టుదలతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తద్వారా గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తిరుపతి పర్యటనలో ఉన్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉంగుటూరు మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతి పట్ల ఆమె భర్త శ్రీకాంత్ తో ఫోన్ ద్వారా సంభాషించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు అండదండలతో, నారా లోకేష్ దశ దిశ నిర్దేశంతో మండవ రమ్యకృష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున పూర్తి అండదండలు అందజేస్తామని భరోసా కల్పించారు.

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని అంజనేయులు, మాజీ శాసనసభ్యులు డా.దాసరి వెంకట బాలవర్ధన్ రావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు చలమలశెట్టి రమేష్, పొదిలి దుర్గారావు తదితరులు మండవ రమ్యకృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హానోక్, మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, కొండేటి కొండలరావు, పుట్టా సురేష్, కోనేరు సందీప్, బోడపాటి రవికుమార్, బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబూరావు, జూపల్లి సురేష్, సర్నాల బాలాజీ, వేగిరెడ్డి పాపారావు, మొవ్వ వెంకటేశ్వరరావు, బొమ్మసాని అరుణ, వడ్డిల్లి లక్ష్మీ, బుస్సే సరిత, మల్లేశ్వరి, మోదుగుమూడి సత్యనారాయణ, పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, తాటిపాముల నాగయ్య, మండవ అన్వేష్, చీమలదండు రామకృష్ణ, షేక్ అబుల్యాజ్ బాష, తంగిరాల శ్రీనివాసరావు, బుస్సే నాగప్రసాద్, చలసాని శ్రీనివాసరావు, పాలడుగు మల్లికార్జునరావు, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకటేశ్వరరావు, కొల్లి బుజ్జి, ప్రభుదాస్, సొంగా సంతోష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా నివారణ అవగాహనకు ఫ్రైడే డ్రైడే





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వాతావరణం మార్పులు వల్ల, నగర ప్రజలు డయేరియాకు గురవకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా నగర కమిషనర్ స్వప్నిల్ మాట్లాడుతూ నగర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలననే ఉద్దేశంతో సురక్షితమైన త్రాగునీటి సరఫరా అందించేందుకు నగరంలో ప్రతిరోజు దాపు ఒక వెయ్యి నీటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ దగ్గర నుండి ఇంటికి చేరేవరకు మీరు ఎక్కడ నీరు కలుషితం కాకూడదు అనే ఉద్దేశంతో, నీటి సరఫరా జరుగు వివిధ చోట్లైన %జుూా=% వాటర్ ట్యాంకులు, వాల్వ్ పిట్స్, ఇళ్లు వద్ద నిరంతరం నీటి నమూనాలు సేకరిస్తూ త్రాగునీటిలో ఎటువంటి కలుషితం జరగకుండా ఎప్పటికప్పుడు చూసుకుంటున్నారని, ప్రజా ఆరోగ్య సిబ్బందితో నిరంతరం పరిసరాలు మొత్తం పరిశుభ్రపరుస్తున్నారని మరోవైపు డ్రైన్ లలో ఎప్పటికప్పుడు సిల్టులను తీస్తూ త్రాగునీటి పైప్లైన్ లోకి డ్రైన్ నీరు పోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో నీటి నిలువల వల్ల వచ్చే ప్రధాన సమస్య దోమలు, వాటి వల్ల కలిగే వ్యాధులు. నగర ప్రజలు డెంగ్యు, మలేరియా బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించేలా శుక్రవారం ఉదయం రాజీవ్ నగర్, లక్ష్మీ నగర్, పోలి క్లినిక్ రోడ్, బృందావన్ కాలనీ లో "ఫ్రైడే – డ్రై డే" నిర్వహించారని తెలిపారు. ఇందులో భాగంగా బయలగిస్ట్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మలేరియా వర్కర్లు, మెడికల్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, అందరూ నగర ప్రజలకు నీటినిలువల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్నారని. నిల్వ ఉన్న నీళ్లలో యం ఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కాలువలను శుభ్రపరిచారని, ప్రతి శుక్రవారం ప్రతి ఇంట్లో నిల్వ ఉండే రుబ్బు రోళ్లు, తోట్లు, టైర్లు, మొదలగు లాంటి నీళ్ల నిల్వకు అవకాశం ఉండే ప్రతి పరికరాని ఖాళీ చేసి శుభ్రపరచుకోవాలని. నిల్వఉన్న నీళ్లలో మాత్రమే దోమలు పెరిగే అవకాశం ఉంటాయి కాబట్టి. నీళ్లను నిల్వ ఉంచకుండా డ్రై గా ఉంచుకోవాలని. ప్రతి శుక్రవారం అనుసరిస్తే దోమల నుంచి, దోమల వల్ల కలుగు వ్యాధుల నుంచి బయటపడచ్చని ప్రజలకు తెలియపరిచారని కమీషనర్ తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ, ప్రజల ఆరోగ్యం కొరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలు కూడా కేవలం కాచిన నీరుని తాగాలని, ఇంటిలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, వేడిగున్న ఆహారాన్ని తీసుకోవాలని, వంట ఉండేటప్పుడు కానీ తినేటప్పుడు కానీ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు వాడిన పిమ్మటే సబ్బుతో చేతిని కడుక్కోవాలని కమిషనర్ స్వప్నిల్ కోరారు.



## మాదకద్రవ్యాలు నిరోధించడంపై అవగాహన సదస్సు

**కంచికచర్ల జూన్ 28 మేజర్ న్యూస్ :** మంచి ఆలస్యం అవుతుంది చెడు త్వరగా అలవాటవుతుంది అనే విషయాలను విద్యార్థులు బాగా గ్రహించాలని నందిగామ ఏసిపి డాక్టర్ బి రవికిరణ్ ఉద్బోధించారు. జిల్లా పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఏసిపి రవి కిరణ్ అద్వర్యములో మాదకద్రవ్యాల వినియోగము యొక్క దుష్పరిణామాలను గురించి బుధవారం స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ శక్తులతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అభిలాషించారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో నందిగామ రూరల్ సీఐ పి.చంద్రశేఖరరావు, కంచికచర్ల ఎస్సై-2 హైమవతి, సిబ్బంది,, మిక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జనసేన సాయం



**చల్లపల్లి, జూన్ 28, మేజర్ న్యూస్ :** స్థానిక నారాయణరావు నగర్ కాలనీ లోని ఎస్టీ ప్రాంతంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గరికపాటి యశోదకు జనసైనికులు సాయమందించారు. జనసేన నాయకుడు అడపా రాంబాబు, జనసైనికులు కలిసి రూ.10వేలను యువనేత మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా బాధితురాలికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పెద్దలు ఆకుల స్వభూప్రసాద్, జివి. తాతారావు, నేతలు తోట కనకదుర్గ, బొందలపాటి వీరబాబు, గంగిశెట్టి రాజేంద్ర, పసుపులేటి రవికుమార్, కొడాలి మురళి, రావి చిట్టి, యన్నం చంద్రయ్య, పిండి రేవతి, మంచికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి శిబిరం నిర్వాహకులు అభినందనీయులు



మొవ్వ మేజర్ న్యూస్: శంకర నేత్రాలయం ( చెన్నై) నటరాజ నాట్యాంజలి (యు ఎస్ ఏ) సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ముత్తేవి శ్రీ కృష్ణాశ్రమం సహకారంతో మండల పరిధిలోని కూచిపూడి లో గల ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం నిర్వహించిన కంటి పొర చికిత్స శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి పొర చికిత్స శిబిరాన్ని ఈ ప్రాంతంలో నిర్వహించిన నిర్వాహకులు అభినందనీయులని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. పేదల పట్ల నిర్వాహకులకు ఉన్న దాతృత్వాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. ఇలాంటి శిబిరాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కంటిపొర చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. కీర్తిశేషులు గడ్డ మణుగు రామమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు గడ్డ మణుగు శివ, శ్రీనివాసు లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయం వైద్య బృందం పెద్ద ముత్తేవి శ్రీ కృష్ణాశ్రమం ప్రతినిధులు పలువురు గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నేతలు రోగులు పాల్గొన్నారు.



# ఆపన్నులకు అండగా మంత్రి లోకేష్ "ప్రజాదర్బార్"

## సమస్యలు విన్నవించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న జనం



**మంగళగిరి మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచేందుకు యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపట్టిన "ప్రజాదర్బార్" కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రజలు ఉండవల్లిలోని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నివాసానికి వస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే యువనేతను నేరుగా కలిసి సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ప్రతి ఒక్కరి సమస్యను విన్న యువనేత.. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అండతో 4 కోట్ల విలువైన భూమి కబ్జా విశాఖ జిల్లా గాజువాక మండలం దువ్వాడలో రూ.4 కోట్ల విలువైన తమ 84 సెంట్ల భూమిని గత వైసీపీ ప్రభుత్వ అండతో దేవెళ్ల వెంకటరమణ, రావి సత్యనారాయణ కబ్జా చేశారని, తమకు న్యాయం చేయాలని గాజువాక మండలం డ్రైవర్ కాలనీకి చెందిన చూచుకొండ శ్రీనివాసరావు, జాగరపు తాతారావు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, సీఐ బి.శ్రీనివాసరావు అండతో ఫోర్జరీ డ్యాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని అక్రమించారని యువనేత ఎదుట వాపోయారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమ భూమిని కాపాడాలని కోరారు. సమస్యను విన్న నారా లోకేష్ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆరేళ్ల నుంచి గుండె, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నానని, 24 గంటలూ ఆక్సిజన్ సిలిండర్ పైనే ఆధారపడి బతుకుతున్నానని చూచుకొండ శ్రీనివాసరావు యువనేత ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. సాయం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

**కరెంట్ బిల్లు సాకుతో వితంతు పెన్షన్ తొలగించారు**

విద్యుత్ షాక్ తో రెండు చేతులు కోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన తాటిబోయిన రవీంద్ర నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కరెంట్ బిల్లు సాకుతో వైసీపీ ప్రభుత్వం తొలగించిన వితంతు పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లి మండలం పోలకంపాడుకు చెందిన అనవాయమ్మ, హైమావతి కోరారు. ఎలాంటి ఆధారం లేని తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం కాజ గ్రామానికి చెందిన కే.రజినీ కోరారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పెన్షన్ అందించాలని యర్రబాలెంకు చెందిన మువ్వా గంగాభవానికి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె వైద్యానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కోవెలమూడికి చెందిన బిరుదు కమలాకరరావు కోరారు. పీజీ చదివిన తాను రాష్ట్ర స్థాయి పారా క్రీడల్లో రాణించానని, పేదరికంలో ఉన్న తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన షేక్ సల్మా విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నేషనల్ హైవే అథారిటీ అమరావతి యూనిట్ ను విజయవాడ ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు యూనిట్ లో కలిపేందుకు ఉత్తర్వులు జారీచేశారని, దీనివల్ల మంగళగిరి యూనిట్ లో పనిచేస్తున్న ఉద్యోగులు రోడ్డునపడుతున్నారని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది కోరారు. మున్సిపల్, కార్పోరేషన్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ దర్శకులుగా అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలని చిత్తూరుకు చెందిన బి.శారద కోరారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏపీ ఆన్ లైన్ మండల కోఆర్డినేటర్స్ గా విధులు నిర్వహించిన తమకు ఉద్యోగ అవకాశం, భద్రత కల్పించాలని ఏపీ ఆన్ లైన్ మండల కోఆర్డినేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని విశాఖకు చెందిన వెల్లూరి అజయ్ పాల్ కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని నారా లోకేష్ వారికి భరోసా ఇచ్చారు.

### పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కారం పై దృష్టి: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు "పోలీస్ గ్రీవెన్స్ డే" ద్వారా దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కార్యాలయం నకు వచ్చిన సిబ్బంది కి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తో పాటు పోలీస్ కార్యాలయం ఎ.ఓ మరియు సెక్షన్ సూపరింటెండెంట్ మరియు స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకట రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు మాటిస్తే ఆచరిస్తారు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే శ కార్యాలయం నందు జులై నెలలో ఇవ్వబోవు పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ నిమిత్తం నగరపాలక సంస్థ అధికారులతో శాసన సభ్యులు నసీర్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎన్నికలలో అన్నమాట ప్రకారం వృద్ధులకు,వితంతువులకు, ఒంటరి మహిళలకు, ట్రాన్స్ జెండర్, డప్పు కళాకారులకు, చర్మకారులకు, చేనేతలకు, మత్స్యకారులకు, కల్లుగీత కార్మికులకు, నెలకు రూ.4000 రూపాయలు వికలాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు, రూ.6000 రూపాయలు పూర్తిగా మంచానికే పరిమితమైన వ్యాధిగ్రస్తులకు రూ.10000 రూపాయలు, చొప్పున పెంచుతూ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు ఆచరించిన గొప్ప మానవతావది చంద్రబాబు గారు అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు, అలాగే జులై మొదటి తారీఖున ఇచ్చే పెన్షన్ కు గత మూడు నెలల పెంచిన బకాయిలతో కలిపి 7000 రూపాయలు పంపిణీ చేస్తారని ఒకటవ తేదీని నూరు శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే నసీర్ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. దీనికి అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని,మరియు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి విషయం తెలియపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఈ పెన్షన్ పంపిణి కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే నసీర్ గారు పిలుపునిచ్చారు. జులై ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ ఒక పండుగ వాతావరణంలాగా జరగాలని అన్నారు. ఈ పెన్షన్ పెంపు పట్ల చంద్రబాబు నాయుడు గారిని తమ ఇంటి పెద్ద కొడుకులా, తమను కంటికి రెప్పలా చూసుకుంటున్నాడని ఆనందోత్సాహాల మధ్య లబ్ధిదారులు చెప్తున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలియజేశారు సమీక్ష సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రజాసమస్యల వెల్లువలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రజాసమస్యలు వెల్లువెత్తుతున్నాయి. గళ్ళా మాధవి ప్రతిరోజు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అయితే ప్రతి రోజు ప్రజల నుండి వినతులు పెరుగుతున్నాయి. వివిధ కారణాలతో అనేక మంది తమకు సంక్షేమ పథకాలను నిలిపివేశారని, తాము పేదవారమని తమ పట్ల వైసీపీ ప్రభుత్వం కుంటి సాకులు చూపి, సంక్షేమ పథకాలు నిలిపి వేసి తమ పొట్టగొట్టినదని తమకు న్యాయం చేయాలనీ మహిళలు కోరారు. దీనికి గళ్ళా మాధవి స్పందిస్తూ... తెలుగుదేశం ప్రభుత్వంలో కక్షలకు స్థానం లేదని, పార్టీలు,కులాలకు అతీతంగా తాము సంక్షేమాన్ని అందిస్తామని, ఈ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికం అని, నిజమయిన లబ్దిదారులకు తప్పకుండా న్యాయం చేస్తామని గళ్ళా మాధవి హామినిచ్చారు.

## ఇటు శాఖల సమీక్షలు చేస్తూ.... ప్రజా.సమస్యలు తెలుసుకుంటూ... అధికారులతో శాఖలవారీగా సమీక్షలు

### ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరణ

### బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి.పవన్ కళ్యాణ్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య:** ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి... ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది. 1986 నుంచి ఈ పోస్టులు భర్తీ చేయడం లేదని విన్నవించింది. ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోవడం వల్ల తన కుమార్తె సర్టిఫికెట్లతో పాటు ఆమె చదువుకోసం దాచిపెట్టిన డబ్బులు కాలిపోయాయని ముమ్మిడి మహేశ్వరి అనే మహిళ కన్నీరు పెట్టుకున్నారు. తమ కుమార్తెను చదువులకి సాయం అందించాలని కోరారు. పలువురు దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరి దగ్గర నుంచి పవన్ కళ్యాణ్ వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.